

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల
## కదలికలపై పోలీస్ నిఘా
2లో
దందాలు సెటిల్మెంట్లు చేసే వారిపై పీడి యాక్ట్ నమోదు చేయాలని సిపి ఆదేశాలు...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 26 అక్టోబర్ 2025 | 16 పేజీలు






# ఇంకెన్నాళ్లు..

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంతో ప్రజల సొమ్ము వృథా...

కోట్ల రూపాయల ప్రాజెక్టు అవస్థలో


ఖమ్మం నగర అభివృద్ధి కల నెరవేరకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం

ఇంకా ఎన్ని రోజులు పూర్తి అవుతుంది?

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :**
ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఒక కీలక ప్రాజెక్టుగా భావించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ప్రస్తుతం నిరక్ష్యాన్లికి బలైపోయింది. గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు, నగర ప్రజలకు అన్ని రకాల వ్యాపారాలు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా రూపకల్పన చేయబడింది. అయితే, నిర్మాణ పనులు పూర్తికాక మధ్యలోనే ఆగిపోవడంతో, ప్రజల సొమ్ము వృథా అవుతోందన్న ఆందోళన ముదురుతోంది.ప్రభుత్వ నిధులతో, కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ మార్కెట్ ప్రాజెక్టు ప్రథమ దశలో మంచి వేగంతో సాగింది. పునాదులు వేసి, భవనం నిర్మాణం కొంతవరకు పూర్తి చేసిన తర్వాత, అనూహ్యంగా పనులు ఆగిపోయాయి. దాంతో, నిర్మాణం అర్ధాంతరంగా మిగిలిపోయి ఇప్పుడు చెత్త, మురికి, పొదలతో నిండిన స్థలంగా మారిపోయింది.

2లో

కార్పోరేషన్ అధికారుల
## నిలువెత్తు నిరక్ష్యం
కుంగిన స్లాబ్‌తో పొంచి ఉన్న పెను ప్రమాదం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 25:** ఖమ్మం కార్పోరేషన్ అధికారుల నిరక్ష్యంల్ల నిలువెత్తున కనిపిస్తోంది. ఖమ్మం నగరంలోని శాంతినర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట రోడ్డు నెంబర్ 4 లో 2019 వ సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు వెంట ఉన్న ఇండ్లను కూల్చి వేశారు.ఈ కూల్చివేతలో ఓ ఇంటి కింది భాగం ను పూర్తిగా కూల్చిన అధికారులు పై కప్పును(స్లాబ్) జేసిబి బొక్కేన్ తో కదిలియడంతో స్లాబ్ కూడా కుంగింది.అలా కుంగిన స్లాబ్ ఇప్పుడు ప్రమాదకరంగా మారింది.




2లో

వంద శాతం పిల్లలకు
## పఠన సామర్థ్యం ఉండాలి
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు.. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ పై విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 25, ప్రభాత వార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు.



2లో

ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు
## అధిరోహించవచ్చు
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ప్రభాతవార్త: ప్రతి ఒక్క విద్యార్థి ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలోని సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.



2లో

## ఛత్తీస్‌ఘఢ్‌లో మావోల ఘాతుకం
ఇన్ ఫార్మర్ నెపంతో ఇరువురిని హతమార్చిన వైనం

# ఇంకెన్నాళ్లు..

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంతో ప్రజల సొమ్ము వృథా... కోట్ల రూపాయల ప్రాజెక్టు అవస్థలో

### ఖమ్మం నగర అభివృద్ధి కల నెరవేరకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం

### ఇంకా ఎన్ని రోజులు పూర్తి అవుతుంది?

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 25:ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఒక కీలక ప్రాజెక్టుగా భావించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ప్రస్తుతం నిరక్ష్యాన్లికి బలైపోయింది. గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు, నగర ప్రజలకు అన్ని రకాల వ్యాపారాలు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా రూపకల్పన చేయబడింది. అయితే, నిర్మాణ పనులు పూర్తికాక మధ్యలోనే ఆగిపోవడంతో, ప్రజల సొమ్ము వృథా అవుతోందన్న ఆందోళన ముదురుతోంది.ప్రభుత్వ నిధులతో, కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ మార్కెట్ ప్రాజెక్టు ప్రథమ దశలో మంచి వేగంతో సాగింది. పునాదులు వేసి, భవనం నిర్మాణం కొంతవరకు పూర్తి చేసిన తర్వాత, అనూహ్యంగా పనులు ఆగిపోయాయి. దాంతో, నిర్మాణం అర్ధాంతరంగా మిగిలిపోయి ఇప్పుడు చెత్త, మురికి, పొదలతో నిండిన స్థలంగా మారిపోయింది.

### ప్రజల సొమ్ము వృథా అవుతోందని స్థానికుల ఆవేదన

ప్రజల పన్ను డబ్బుతో నిర్మించాల్సిన ఈ మార్కెట్ ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో కోట్లు ఖర్చు చేశామని ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టు భవనం చుట్టూ చెత్త, గడ్డి, మురికితో నిండిపోయింది. ఇలా వదిలేస్తే ప్రజల సొమ్ము వృథా అవుతుంది కదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కొంతమంది స్థానిక వ్యాపారులు చెబుతూ ఈ భవనం ప్రజలకు ఉపయోగపడకపోవడంతో ఇప్పుడు కొందరు గ్రానైట్ వ్యాపారులు తమ మెటీరియల్ నిల్వ చేయడానికి వాడుకుంటున్నారు. రాత్రివేళల్లో మందుబాబులు ఇక్కడికి చేరి మద్యం తాగుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది నగరానికి అవమానం అని తెలిపారు.

### ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందా?

మార్కెట్ ప్రాంగణం ప్రస్తుతం రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ పర్యవేక్షణ చేయకపోవడంతో ఆ ప్రాంగణంలో భద్రతా లోపాలు ఏర్పడ్డాయి. చుట్టుపక్కల నివాసితులు, వ్యాపారులు దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

### కార్పొరేషన్ అధికారులు మోనం ఎందుకు?

కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టు ఇంతవరకు పూర్తి కాకపోవడంపై అధికారులు మోనం వహించడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. ఇంత పెద్ద నిర్మాణం అర్ధాంతరంగా వదిలేయడం అంటే ప్రణాళిక లోపమా? లేక నిరక్ష ్యమ్లా?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ సంస్థ మధ్య ఏవైనా పరస్పర వివాదాలు ఉన్నాయా? లేక నిధుల కొరతే కారణమా? అనే విషయంపై కూడా స్పష్టత లేనట్లు తెలుస్తోంది.

### నగర ప్రజల డిమాండ్

ప్రజల డిమాండ్ స్పష్టంగా ఉంది !! ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు వెంటనే పునఃప్రారంభించాలి. ప్రభుత్వం మరియు కార్పొరేషన్ అధికారులు ప్రజల సొమ్మును రక్షి ంచి, ప్రాజెక్టును పూర్తి చేయాలి."అదే సమయంలో, నగరంలో ఉన్న ఇతర ప్రాజెక్టుల్లా ఇది కూడా నిరక్ష్యాన్లికి గురి కాకుండా చూడాలని వారు కోరుతున్నారు. ఖమ్మం నగర ప్రజల అభిప్రాయం ఏకంగా ఉంది మాకు ఆధునిక మార్కెట్ కావాలి, చెత్త గుట్టలు కాదు.

### ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత ఇవ్వాలంటూ డిమాండ్

ప్రజలు, వ్యాపారులు ఒక్కసారిగా ప్రశ్నిస్తున్నారు !!! ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎప్పుడు పూర్తవుతుంది? ఎవరు ఈ పనులు పూర్తి చేస్తారు? ఇన్ని నెలలు, ఇన్ని సంవత్సరాలు గడిచినా ఎటువంటి చర్యలు లేవు. కనీసం ఇప్పుడు అయినా అధికారులూ, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.ప్రజల సొమ్ముతో నిర్మించిన ఈ మార్కెట్ భవనం, నగరానికి గర్వకారణం కావాల్సింది కానీ ఇప్పుడు నిరక్ష్యాన్లికి నిదర్శనంగా మారింది.

---

## వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు.. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ పై విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 25, ప్రభాత వార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫొనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ప్రతి ఒక్క విద్యార్థి ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలోని సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వర రావు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ చావా లక్ష్మీ ్మనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని సాఫ్ట్వేర్ రంగంలో కొత్త కొత్త టెక్నాలజీ లు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకుంటే ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అన్నారు. నూతన విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులకు మార్గ నిర్దేశం చేయాలని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైంటిస్టులు ఫార్మర్ల పాత్ర ఎంతగానో ఉందని కావున విద్యార్థులు ఆ వైపు దృష్టి సారించాలని అన్నారు. సివిల్స్ లో రాణించాలనుకునే విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అదే విధంగా ప్రత్యేకంగా తరగతులు చెప్పేందుకు సైతం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు గ్రూప్ వన్ ఆఫీసర్ భానోత్ పృథ్వి మాట్లాడుతూ బీటెక్ విద్యను అభ్యసించేవారు ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష సాధనకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఎన్పిటిఈఎల్, స్వయం కోర్స్ ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగ పడతయాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్. రమేష్, శ్రీకాంత్, సైదయ్య ,బాబురావు లక్పతి, హెచ్ఓడి లు మునీర్, రవికిరణ్, కృష్ణమోహన్, వినోద్, వెంకటేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు




---



కమిషనరేట్ లో రౌడీ షీటర్ల ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

## రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీస్ నిఘా

### దందాలు సెటిల్మెంట్లు చేసేవారిపై పీడి యాక్ట్ నమోదు చేయాలని సిపి ఆదేశాలు.

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త :** రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిత్యం నిఘా పెట్టాలని,గత మూడేండ్లలో తరచూ భూదందాలు,దౌర్జన్యాలు, సెటిల్మెంట్లు, దాడులతో పాటు గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేస్తూప్రజా జీవనానికి విఘాతం కలిగించే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలించాలన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్ల కదలికలపై పోలీస్ అధికారులు దృష్టి పెట్టారు. వారి ఇండ్లకు వెళ్లి ఆరా తీశారు. వివరాలు సేకరించారు.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నేరస్తులు సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రతిఒక్కరిపై సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఏర్పాటు చేశామని,ఏ చిన్న తప్పు చేసినా పట్టేస్తామన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వదిలి సమాజంలో మంచి ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. నేరస్తులు తొందరపాటుతనంతో చేసిన నేరాలు వారి కుటుంబ సభ్యులను ఇబ్బందుల్లో పడేశాయని గుర్తు చేశారు. గతాన్ని మరిచిపోయి.. మారిన మనసుతో ముందడుగు వేయాలని కోరారు. సత్ప్రవర్తన కలిగి ఉన్న నేరస్థులపై షీట్ ఎత్తివేసే అవకాశం ఉంటుందని కౌన్సిలింగ్ ఇచ్చారు.


## కార్పోరేషన్ అధికారుల నిలువెత్తు నిరక్ష్యం

### కుంగిన స్లాబ్‌తో పొంచి ఉన్న పెను ప్రమాదం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 25:** ఖమ్మం కార్పోరేషన్ అధికారుల నిరక్ష్యం నిలువెత్తున కనిపిస్తోంది. ఖమ్మం నగరంలోని శాంతినర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట రోడ్డు నెంబర్ 4 లో 2019 వ సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు వెంట ఉన్న ఇండ్లను కూల్చి వేశారు.ఈ కూల్చివేతలో ఓ ఇంటి కింది భాగం ను పూర్తిగా కూల్చిన అధికారులు పై కప్పును(స్లాబ్) జేసిబి బొక్కెన్ తో కదిలియడంతో స్లాబ్ కూడా కుంగింది.అలా కుంగిన స్లాబ్ ఇప్పుడు ప్రమాదకరంగా మారింది.ఆ ఇంటి పక్కనే నివసిస్తున్న నివాస ప్రజలు స్లాబ్ ఎప్పుడు కులుతుందోననని భయం గుప్పిట్లో జీవిస్తున్నారు.స్లాబ్ ఒక్కసారిగా కులితే, ఆర్థిక,ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని...కుంగిన స్లాబ్ ను పూర్తిగా నేలమట్టం చేసి తమకు ప్రాణ హాని లేకుండా చూడాలని పక్క ఇండ్ల నివాస ప్రజలు ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాబ్ కుంగి ప్రాణ నష్టం జరిగిన తర్వాత అధికారులు మేలుకోకుండా... ముందస్తు చర్యలు చేపట్టి నివాస ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని చుట్టుపక్కల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.డివిజన్ జవాన్,శానిటేషన్ ఇన్స్పెక్టర్,ఉన్నతాధికారులకు సమస్యను విన్నవించిన ఏమాత్రం స్పందించడం లేదని గోడు వెళ్లబుచ్చుతున్నారు.ఇప్పటికైనా ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు స్పందించకపోతే...జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి,కుంగిన స్లాబ్ ఇంటిని నేలమట్టం చేయాలని కోరుతున్నారు.కెఎంసి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు( యాకుబ్ పాష,స్థానికుడు )స్లాబ్ కుంగి ప్రమాదకరంగా మారిందని డివిజన్ జవాన్,ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.చుట్టు పక్కల ఉన్న నివాస ప్రజలమైన మేము భయం గుప్పిట్లో జీవిస్తున్నాం. ఇకనైనా కుంగిన బిల్డింగ్ స్లాబ్ ను నేల మట్టం చేసి రక్షణ కల్పించాలి.

## ఛత్తీస్‌ఘడ్ లో మావోల ఘాతుకం

### ఇన్ ఫార్మర్ నెపంతో ఇరువురిని హతమార్చిన వైనం



**చర్ల ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఘాతు కానికి పాల్పడ్డారు. ఇన్ఫార్మర్స్ నెపంతో ఇద్దరు గ్రామస్థులను హత్య చేశారు. మృతులు బాసగూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని నేలకాంకేర్ గ్రామానికి చెందిన తిరుపతి సోధి, రవి కటం గా గుర్తించారు. మావోయి స్టులు శుక్రవారం రాత్రి మృతుల ఇంట్లోకి చొరబడి అతి ధారుణంగా హత్య చేసినట్లు సమాచారం. ఈ విషయంపై బాసగూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి



*మణుగూరు, ప్రభాత వార్త, అక్టోబర్ 25:*
మణుగూరు మండల పరిధిలోని తోగ్గుడెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కు సంబంధించి మణుగూరు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు పట్టణానికి చెందిన సందుపట్ల కృష్ణారెడ్డి శనివారం సాయంత్ర పాల్వంచ వెళ్లి సెకండ్హ్యాండ్ కారు టీఎస్ 28 బి 2169 నెంబర్ గల కారు కొనుగోలు చేసుకొని తిరిగి మణుగూరు వస్తున్న క్రమంలో తోగ్గూడెం వద్ద కారు అతివేగంగా రావడం వలన ప్రమాదవశాత్తు అదుపుతప్పి చెట్టుని బలంగా ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుడు క్రిష్ణారెడ్డి ని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు . కృష్ణారెడ్డి భార్య సందుపట్ల సబిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు పోలీసులు తెలిపారు

## పత్తి రైతులను ఆదుకోవాలి

*వైరా అక్టోబర్ 25 (ప్రభాతవార్త)*



ఖమ్మం జిల్లాలో నెల రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు రైతుల యొక్క పత్తి మొత్తం దెబ్బతినిపోయిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర రావు శనివారం డిమాండ్ చేశారు. వైరాలో విక్రమ్ భవనంలో ఎలదండి బాబు అధ్యక్షతన పార్టీ డివిజన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఇప్పటికే మిర్చి, వరికి గిట్టుబాటు ధరలు లేక రైతాంగం కుదేలైనా గాని రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యంగా ఉండి రైతాంగాన్ని ఆదుకోవడం లేదని, ఈ సమయములో పత్తి అకాల వర్షాలు వల్ల దెబ్బ తినటం వలన రైతాంగా తీవ్రంగా నష్టపోయిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లని సుప్రీంకోర్టు చట్టం చేసి ఆమోదించాలని, తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులకు నెలకు గ్రేడ్ వన్ 28000 వేలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అన్ని రకాల ధరలను తగ్గించి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సివైపుల్లయ్య, ఆవుల అశోక్, డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు, ఎలదండి బాబు, తడకమల్ల సీతారాములు, పాశం అప్పారావు, మేడికొండలరావు, మోదుగులాలమ్మ, కె దరగయ్య, ఎస్ కే జానీ, బండారి భద్రయ్య,నూణావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని మించిన తనయుడు పొదిల రాజేష్

*ఖమ్మం అర్బన్,అక్టోబర్ 25(ప్రభాత వార్త)*
పొదిల రాజేష్ తండ్రి రవికుమార్‌ను మించిన తనయుడని మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు పొదిల రవికుమార్ తనయుడు యువజన మున్నూరు కాపు నాయకుడు పొదిల రాజేష్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంకి వెళ్లి రాజేష్‌తో కేకు కట్ చేపించి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపు రాష్ట్రజిల్లా నాయకత్వం రానున్న కాలంలో బిజినెస్‌లో మరింతగా అభివృద్ధి చెంది నిండు నూరేళ్ల ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆనందముగా జరుపుకోవాలని ఆశీస్సులు అందచేసారు.ఈ వేడుకలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి దేవేంద్ర, ఖమ్మం నగర కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకన్న,జీవివిఎల్ నరసింహారావు, సి హెచ్ విప్లవ్ కుమార్, పసుపులేటి వెంకట్, చౌడం నరసింహారావు, తిరుమల శెట్టి జయప్రకాశ్, కోనేటి నారాయణ, ఆర్ కె నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, వెంకట్ నాయుడు,రమేష్, గోకుల్,సలీమ్, నవీన్,సంపటం శ్రీను, సుంకరి కృష్ణ ఖానాపురం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విత్తన మొక్కజొన్న రైతులకు అవగాహన



*తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త*
విత్తన మొక్కజొన్న సాగుచేసే రైతులు ఏజెంట్లను ఎన్నుకునే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ సూచించారు. శనివారం మండల పరిధిలోని రామానుజవరం, వెంకటాపురం గ్రామాలలో మొక్కజొన్న విత్తన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మొక్కజొన్న వేసే ప్రతి రైతు తప్పకుండా అగ్రిమెంట్ పొందాలని విజ్ఞప్తి చేశారు. దిగువ పొలాలలో, ఇసుక భూములలో, ఎర్ర భూములలో విత్తన మొక్కజొన్న వేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జి. శివకుమార్, నవ్య, రైతులు ఏరువ గోపాలరావు, ఉప్పల్ల సాంబశివరావు, భద్రయ్య, పోలేపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెం హత్యకేసును ఛేదించిన పోలీసులు..

### . చేతబడి మంత్రాలు చేస్తున్నాడనే నందయ్యను హత్యచేశారు.

*.. రుద్రంపూర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*
మృతుడు నందయ్య చేతబడి మంత్రాలు చేయడం వల్లనే తన కుమారుడు చనిపోయాడు అని దారుణ హత్యకు పాల్పడ్డారు. జిల్లాలోని కలకలం రేపిన మర్రిగూడెం హత్య సంఘటనను పోలీసులు ఛేదించారు. ఈ నెల 22 వ తేదీ రాత్రి 11 గంటలకు చుంచుపల్లి మండలం మర్రిగూడెం గ్రామం పెనగడప పంచాయితీ మర్రిగూడెం గ్రామంలో జరిగిన ఈ ఘటన ఫిర్యాదుదారుడు పెద్దం గౌతమ్ ఇచ్చిన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. గౌతమ్ ఫిర్యాదు మేరకు నిందితుడు పోడియం రాము, తాపర్ల వెంకటేష్, అనిల్, ఉంగయ్య అనే నిందితులు మృతుడి ఇంటి ఆవరణలోకి చొరబడి హత్యకు పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి... గతంలో నిందితుడు పోడియం రాము కుమారుడు అనారోగ్య కారణాల వల్ల చనిపోయాడు. దానికి కారణం మృతుడు పద్దం నందయ్య చేతబడి మంత్రాలు చేయడం వల్ల చనిపోయాడనే నెపంతో కక్ష కట్టి ఈ నలుగురు కలిసి కర్రలతో, గొడ్డలితో కొట్టి పద్దం నందయ్య హత్యా చేశారు. అనంతరం మృతుని శవాన్ని తీసుకొని వెళ్లి తెల్లవాగులో పడేశారు. శనివారం కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో నిందితులలో ఒకడైన తాపర్ల వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఒక గొడ్డలి, మూడు కర్రలను స్వాదినం చేసుకోని రిమాండ్ కు తరలించడం జరిగింది.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ అడ్డుకున్న గ్రామస్తులు.

### ట్రాక్టర్ యాజమాని, గ్రామస్తులు మధ్య కోట్లాట.

*..టేకులపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:*



టేకులపల్లి మండలంలో సంపత్ నగర్ సమీపంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం.... టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ పాలవాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు గ్రామస్తులు అడ్డుకున్నారు. వాగు నుంచి రోడ్డు వస్తున్న ట్రాక్టర్ను గ్రామస్తులు అడ్డుకోగా ఆపిన ఇసుక ట్రాక్టర్ యాజమాని, కోయగూడెం మాజీ ఎంపీటీసీ భర్త ట్రాక్టర్ వద్దకు రావడంతో ఇరువురి మధ్య వాగ్వాదం, కొట్లాట చేసుకుంది. అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు పట్టించుకోవాట్లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణా సాగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. బోడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# నేరాలు-దారుణాలు

## రహదారులు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి: సిపిఎం



*తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త*
మండల కేంద్రమైన తల్లాడలో రహదారులు, డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తల్లాడ నుండి భద్రాచలం, మణుగూరు, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఇటు సత్తుపల్లి, రాజమండ్రి, విశాఖపట్టణం ప్రాంతాలకు వెళ్ళు వాహనాలకు ప్రధాన కూడలిగా ఉన్న తల్లాడ రోడ్ల పరిస్థితి అతి దారుణంగా ఉందని, రోడ్లపై ఉన్న గుంటలు పక్కనే ఉన్న డ్రైనేజీ సమస్య, తల్లాడకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు చేయాలని, రోడ్డుపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, మన్నేపల్లి రామారావు, పులి వెంకట నరసయ్య, చల్లా నాగేశ్వరరావు, మన్నేపల్లి అర్జున్‌రావు, నారకొండ రవి, కర్లకంత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించండి



*తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త*
అకాల వర్షాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో తల్లాడ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల తీవ్ర నిరాశతో ఉన్న రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, పులి వెంకట నర్సయ్య, మన్నేపల్లి రామారావు, మన్నేపల్లి అర్జున్‌రావు, కర్లకంత శ్రీను, నారికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కాలేజీ లో విద్యార్థి ని మిస్సింగ్

*ఖమ్మం అర్బన్,అక్టోబర్ (ప్రభాత వార్త )*
ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో గల కోర్టు సమీపంలో ఉన్న ఎస్ ఆర్ కాలేజీలో యం పి సి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని కనపడకుండా పోయినట్లు సమాచారం. కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతూ అదే కాలేజీకి సంబంధించిన హాస్టల్లో ఉంటూన్న విద్యార్థిని గురువారం మధ్యాహ్నం నుండి కనపడకపోవడంతో కాలేజీ యాజమాన్యం ఖానాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఖానాపురం అర్బన్ సీఐ భాను ప్రకాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డిస్ట్రిక్ట్ లెవెల్ సెలక్షన్ ట్రైల్స్ విజేతలకు శుభాకాంక్షలు..

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ సెలక్షన్ ట్రైల్స్ నందు వివిధ విభాగల్లో గెలుపొందిన క్రీడాకారులకు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలిపారు. భద్రాద్రి జిల్లా అన్ని క్రీడలకు పుట్టినిల్లు. సైక్లింగ్ లో కూడా జిల్లా కి మంచి పేరు తేవాలని, ఇది మొదటి అడుగు అని ఇదే విదంగా భద్రాద్రి జిల్లా పేరుని రాష్ట్ర ,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులను ఉదేశించి మాట్లాడం జరిగింది. క్రీడాకారులకి ఎలాంటి సమస్యలు వున్నా, క్రీడాలకు సంబందించిన ఎలాంటి అవసరం వున్నా సరే ముందు ఉండి ఆ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి డిస్ట్రిక్ట్ సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,సెక్రటరీ వి. వి. జి. కృష్ణ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుట్ట శంకరయ్య, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యూగేందర్ రెడ్డి, ఈసీ మెంబెర్ వైవీ రావు, పి. వి. వి. సత్యనారాయణ సీనియర్ సైక్లింగ్ కోచ్, సీనియర్ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**చుంచుపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పెనగడప , రుద్రంపూర్ , రామాంజనేయ కాలనీ బాబు క్యాంప్ , విద్యానగర్ కాలనీ , తదితర గ్రామాలలో నాగుల చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . తెల్లవారుజామునుండే భక్తులు శివాలయాలను దర్శించుకుని పుట్టలో పాలు పోశారు . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యానగర్ కాలనీలో గల శివాలయం నందు ఆలయ అర్చకులు లలిత కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు , అభిషేకాలు , గోత్రనామాలతో పూజలు నిర్వహించారు . ఆలయ ప్రాంగణమంతా హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో మారుమ్రోగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అఖిల భారత ఐక్య రైతు సంఘం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**



భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పత్తి పంట చేలను అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ, అఖిలభారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ ఏడాది ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు సాగు చేసిన పత్తి పంట ఎక్కువ శాతం నష్టపోయిందని అన్నారు. నష్టపోయిన పత్తి పంటకు ఎకరానికి 50వేల.రూపాయలు నష్టపరిహారం అందించి పత్తి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ పనులను తక్షణమే ప్రారంభించి పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అధిక వర్షాలు వల్ల పొలాలకు వెళ్లే రహదారులు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని, దీనివలన ఆయా ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొలాలకు వెళ్లే రహదారులను మరమ్మతులు చేసి రైతులకు అనుకూలంగా ఉండే విధంగా మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, నాయకులు రాయల సిద్దు, ఇరప రాములు, మధు, అనసూయ, వెంకటమ్మ, పుష్ప, ధనమ్మ, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన సిపిఐ శతవసంతోత్సవాల జరపాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

**కొత్తగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**




గ్రామగ్రామాన సిపిఐ శతవసంత ఉత్సావాలు సంబరంగా జరుపోకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్‌లో శనివారం జరిగిన లక్షీ మ్రదేవిపల్లి సిపిఐ మండల సమితి సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిసెంబర్ 26నాటికి పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకొంటోందని, ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో జెండావిష్కరణలు జరిపి పార్టీ పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలన్నారు. ఖమ్మంలో 26న జాతీయ స్థాయి ముగింపు ఉత్సావాల బహిరంగ సభ జరగబోతోందని జిల్లా నుంచి లక్ష మందిని తరలించే దిశగా పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సభకు 40దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి దీటి లక్షీ మ్రపతి, మామిడాల ధనలక్షి మ్మ, రత్నకుమారి, దార శ్రీనివాస్, నూనావత్ గోవిందు, పూర్ణచందర్ రావు, శాపావత్ రవి, కళ్లెం సత్యనారాయణ, కుంజా రాంబాబు, దేవరగట్ల రాంబాబు, కరం జనార్దన్, వెంకటనర్సయ్య, మంద నిర్మల, మిర్యాల రాము, సంగం రాము, జర్పుల హరి, జర్పుల మురళి, ధనుంజయ్, యాకుబ్ పాషా

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**- కాకర్ల పాలగుట్టపై పోటెత్తిన భక్తులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో నాగుల చవితి పర్వదిన వేడుకలను శనివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నాగుల చవితి పర్వదిన విశిష్టత పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్ష చేపట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. మహిళలు వేకువజామునే నాగుల పుట్టలలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు నాగుల పుట్టలో పాలు పోయడానికి బారులు తీరారు. జూలూరుపాడు, కాకర్ల, పడమట నర్సాపురం, గుండెపుడి, పాపకొల్లు, వినోబానగర్, బేతాళపాడు, కరివారిగూడెం పలు గ్రామాల్లో నాగుల పుట్టకు పాలు పోసి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు బారులు తీరారు. కాకర్ల పాలగుట్టపై కొలువుదీరి ఉన్న రుక్మిణీ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయం పక్కనే ఉన్న నాగేంద్ర స్వామి ఆలయానికి కూడా తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. పరిసర గ్రామాల నుంచి కూడా ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కొంతమంది భక్తులు పిల్లలకి చెవులు కుట్టించి మొక్కులు తీర్చుకున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమాన

**- మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయమూర్తి తీర్పు**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**




ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణ లో ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిన ఏడుగురికి శనివారం ఖమ్మం స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి శ్రీమతి బక్కెర నాగలక్షి మ్మ ముందు హాజరుపరిచినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గౌరవ న్యాయమూర్తి ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా విధించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులకు సహాయంగా నగరంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కమ్యూనిటీ సేవ చేయాలని తీర్పు వెల్లడించారని తెలిపారు.

## లైంగిక వేధింపులు, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



చట్టాలు హక్కుల్లపై బాలికలు విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకునేలా అవగాహన కల్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం మధిరలోని షెడ్యూల్డ్ తెగ హాస్టల్ మరియు తిరుమలాయపాలెంలోని ఎస్టీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన పోలీస్ అధికారులు విద్యార్థుల భద్రత లైంగిక వేధింపులు, పోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## బీఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**- బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు బావ్ సింగ్ నాయక్**

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

బీ ఆర్ఎస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు పనిచేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బావ్ సింగ్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రోంపేడు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 గ్యారెంటీ లు, 420 హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తారు అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ గెలుపే అని అందుకు నిదర్శనంగా గులాబీ జెండాను ఎగురవేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామాలలో గులాబీ జెండా రెపరెపలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సోమన్న, గణేష్, భార్గవ్, హరియా, శ్రీధర్, కృష్ణ, శంకర్, రమేష్ రవి అశోక్ బాలాజీ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మెగా - జాబ్ మేళా ఏర్పాట్లు పరిశీలించిన డైరెక్టర్

రుద్రంపూర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:





ఆదివారం సత్తుపల్లి లో జరిగే " మెగా జాబ్ మేళా " ఏర్పాట్లు డైరెక్టర్ ( పి అండ్ పి ) కె వెంకటేశ్వర్లు, డాక్టర్ మట్టా దయానంద్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజులు శనివారం పరిశీలించారు. సత్తుపల్లి లోని రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో, సత్తుపల్లి సింగరేణి సహకారం తో ఆదివారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అయ్యే" మెగా జాబ్ మేళా " ఏర్పాట్లు ను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ.నరసింహారావు, జెవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్సుల తనిఖీ..

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో శనివారం 108 అంబులెన్సులను క్వాలిటీ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంబులెన్స్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని పరికరాలను వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం సమన్వయకర్త సతీష్ , క్వాలిటీ డిపార్ట్మెంట్ వెంకట్ , ఫకీర్ దాస్ పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం కృషి ఫలితంగా బదిలీల ఆర్డర్లకు మోక్షం

**- ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

రుద్రంపూర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



సింగరేణిలో ఉన్న ట్రాన్స్ఫర్ పాలసీని మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) పలు మార్లు యాజమాన్యం తో చర్చించి ఒప్పించి కార్మికుల వ్యక్తి గత, మ్యూచ్వల్, స్పౌస్, హెల్త్ గ్రౌండ్ ప్రాతిపదికన శనివారం 114 మందికి ట్రాన్స్ఫర్ ఉత్తర్వులు ఇప్పించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికులు ఎవరైతే పని చేస్తున్న ప్రదేశంలో 3 సం. ల సర్వీస్ ఉండి ఖాళీ ఉన్న ప్రాంతానికి ట్రాన్స్ఫర్ కోరుకున్న వారికి, మ్యూచ్వల్ ట్రాన్స ఫర్ పెట్టుకున్న వారికి, స్పౌస్ కేస్ లో ఖాళీలను బట్టి, అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖాళీలు ఉన్న ప్రాంతానికి ట్రాన్స్ఫర్ కోరిన వారికి శనివారం సింగరేణి యాజమాన్యం ట్రాన్స ఫర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్ఫర్ పాలసీలో మ్యూచ్వల్ ట్రాన్స ఫర్ కి కూడ మూడు సంవత్స రాల సర్వీస్ నిబంధన ఉండేదని, ప్రస్తుతానికి మూచ్యువల్ ట్రాన్స్ఫర్ పై 3 సంవత్స రాల నిబంధనను, స్పౌస్‌కేసు ఖాళీల ప్రాతిపదికన వీటిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించి, వారికి కూడా ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డైరెక్ట్ ట్రాన్స్ఫర్స్ మూడు సంవత్స రాలు దాటిన వారికి ఖాళీల ప్రాతిపదికన వారికి కూడ ట్రాన్స ఫర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ విధంగా ట్రాన్స ఫర్ ఆర్డర్లు ఏఐటీయూసీ కృషి ఫలితంగా విడుదల అయినాయని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్లో అవగాహన

రుద్రంపూర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:





జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు "చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రామవరం సమీపంలోని ఏకలవ్య మోడల్ స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ ప్రతాప్ హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మనీషా , ఎ ఎస్ ఐ ర్యూన్సీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి 83 మంది ఉత్తీర్ణత...

రుద్రంపూర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

గోవు పర్యావరణ పరిరక్షణ శాస్త్రీయ విజ్ఞానము గోవిజ్ఞాన పరీక్షలు రాష్ట్రస్థాయి అర్హత కోసం ఈనెల 15వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గో సేవ కన్వీనర్ కే వై స్వామి ఆధ్వర్యంలో రామవరం స్వర్ణ భారతి ఉన్నత పాఠశాలలో 354 మంది విద్యార్థిని విద్యార్థులతో జిల్లా స్థాయిలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో నుండి 83 మంది రాష్ట్రస్థాయి కి ఉత్తీర్ణత సాధించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం వారు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆదివారం రాష్ట్రస్థాయి లో పరీక్షలు రాయించడానికి గో సేవ జిల్లా కన్వీనర్ కేవై స్వామి ఆధ్వర్యంలో హైదరాబాద్ కి తీసుకెళ్లడం జరుగుతుంది. రాష్ట్రస్థాయిలో అర్హత సాధించిన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50వేల రూపాయలు, మూడవ బహుమతి 25వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని కేవై స్వామి తెలిపారు.

## కాకర్ల ఉన్నత పాఠశాలలో తిథి భోజనం

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:

మండల పరిధిలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేశారు. పాఠశాలలో పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్యవంతమైన అదనపు ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా హైదరాబాదులో ఉంటున్న కాకర్ల నివాసి, ప్రముఖ న్యాయవాది హరి సుబ్బారావు, ఉమాదేవి దంపతులు మిర్యాల రమేష్ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మద్దిశెట్టి శ్రీనివాసరావు, సంపత్ కుమార్, ఖాజామియా, సత్యం,, మాధవి, రాణి, మాధురి, కరుణాకర్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## వందేళ్ల ఉత్సవాల జయప్రదానికి కదలిరండి

**- గడపగడపకు శతవసంతల ఉత్సావాల సమాచారం చేరవేయాలి**

**- జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ప్రచారం కార్యక్రమాలు**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



దేశ స్వతంత్ర పోరాటం నుంచి పురుడుపోసుకొని ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని నవభారత నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పూర్తి చేసుకుంటున్న సందంబంగా జరుగుతున్న శత వసంతోత్స వాకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరగనున్న జాతీయ స్థాయి ఉత్సావాలను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. పట్టణంలోని రామవరం ఏరియా ప్రచార కార్యక్రమం, నిధివసూళ్ల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల ఉత్సావాలు ఖమ్మం నగరం వేదికవుతోందని, 40దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ రాష్ట్రాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు ఈ ఉత్సావాల బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్నికేంద్రాల్లో ప్రచార కార్యక్రమాలు, నిధివసోళ్లను కార్యక్రమం ప్రారంభమయ్యిని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విజయాంతంకోసం అన్నివర్గాల ప్రజలు తోడ్పాటునందించాలని అయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నాయకులు గోపీకృష్ణ, డబ్బెట్టి గురుమూర్తి, పాటి మోహన్, గుత్తుల శ్రీనివాస్, గుగులోత్ నగేష్, తూముల శ్రీనివాస్, ఖయూమ్,జలీల్, కృష్ణ, బాలాజీ, కోరిమి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** స్థానిక ఎంజి రోడ్ లోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేసారు. స్వామివారికి ఉదయం 6 గంటల నుండి భక్తుల గోత్రనామములచే విశేష అభిషేక కార్యక్రమాలు నిర్వహించబడినవి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని అర్చించి తరించినారు.

## నేడు రొమ్ము క్యాన్సర్ అవగాహన ర్యాలీ

**- అందరు భాగస్వామ్యులుకండి: కల్పన చౌదరి**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ సంయుక్త సహకారంతో ఆదివారం జరప తలపెట్టిన రొమ్ము క్యాన్సర్ పై అవగాహన ర్యాలీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్పనా చౌదరి కోరారు. శనివారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో.. ఈ ర్యాలీ ఆదివారం ఉదయం 10 గంటలకు అంబేద్కర్ సెంటర్ నుండి పాల్వంచ బస్టాండ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అందరు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తునా ర్యాలీలో పాల్గొని క్యాన్సర్ గురించి మరింత అవగాన పెంచుకొని, ఇతరులకు పెంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.







## నాగుల చవితి పర్వదినం సందర్భంగా పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు

పాల్వంచ టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: నాగుల చవితి సందర్భంగా శనివారం పాత పాల్వంచ గడియ కట్టలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ప్రాంగణంలోని నాగేంద్ర స్వామి పుట్టలో భక్తులు పాలు పోసి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. అంతకుముందు శిరిడి సాయిబాబాకు దేవాలయం పూజారి దాసోజు సతీష్ ఆచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో షిరిడి సాయిబాబా దేవాలయం వ్యవస్థాపకులు ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, పాశం నాసరయ్య, ముదిగొండ శ్రీను, కట్టా నరసింహారావు, వనమా సత్యనారాయణ, పాశం నరసింహారావు, పాశం గోపాలరావు, లోగాని వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## కేటీపీఎస్ రిటైర్డ్ ఏడీఈకి ఆశా గీతాంజలి 2025 అవార్డు

**- అభినందించిన కొత్వాల, కాంగ్రెస్ నాయకులు**

పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



ప్రతిష్టాకరమైన ఆశా గీతాంజలి 2025 అవార్డు పాల్వంచకు చెందిన రిటైర్డ్ కేటీపీఎస్ ఏడిఈ వై వెంకటేశ్వరరావు (వై.వి)కి బహుకరించారు. గిరిజన ఆదివాసి సాధికారత జీవనోపాధి అనే అంశంపై వెంకటేశ్వరరావు అందించిన సేవలకు గుర్తింపుగా పై సంస్థ అవార్డును ప్రకటించింది. దీనిని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వై.వి కి అవార్డు ప్రధానం చేయడాన్ని హర్షిస్తూ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందించారు స్థానిక అయ్యప్ప నగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వై.వి ని శాలువా, బొకేలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి ధారా చిరంజీవి, వాసుమల్ల సుందర్, డిష్ నాగేశ్వరరావు, చాంద్ పాషా, ధర్మసోత్ ఉపేందర్, బాలాజీ నాయక్, కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డిఏ బకాయిలు చెల్లించి పిఆర్సి ప్రకటించాలి

**- టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాథీరామ్**

ఆళ్లపల్లి 25 అక్టోబర్ ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలను చెల్లించి పిఆర్సి ని ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాథీరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్పీహెచ్ఎస్ మర్కోడు పాఠశాలలో ఆ సంఘం మండల అధ్యక్షులు అగ్గి రామకృష్ణ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ పాఠశాలలకు తనిఖీ బృందాల పేరుతో ఉపాధ్యాయులను డిప్యేషన్ల పై తీసుకోవడం వల్ల ఆయా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందన్నారు పర్యావేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయకుండా ఉపాధ్యాయులని తనిఖీ పేరుతో తీసుకోవడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ లేదన్నారు. కాంప్లెక్స్ స్థాయి నుండి సిఆర్పిలు ఎంఈఓ లు డీఈవోలు ఖాళీలు భర్తీ చేసి పర్యవేక్షణ చూడాలన్నారు. ఇప్పటికే పాఠశాలలో ఆన్లైన్ పేరుతో ఉపాధ్యాయులపై పని భారం పెరిగి బోధనా సమయం వృధా అవుతుందన్నారు.ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రమోషన్స్ పండిట్ పీటీల అప్‌గ్రేడేషన్ చేపట్టాలని కోరారు సిఆర్టి ల శాలరీలు వెంటనే విడుదల చేయాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే విడుదల చేయాలన్న.ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు డి నాగేశ్వరరావు జి వీరన్న బాబు ఈ సమ్మక్క శారదామని వేణు ప్రేమ్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## గులాబీ గూటిలో 70 కుటుంబాలు చేరిక

**- ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?**

**- ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ**

**- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి**



ఆళ్లపల్లి 25 అక్టోబర్ ప్రభాతవార్త: మండల కేంద్రంలో కారు గూటికి రాయిలంక తునికిబండ్ల రామంజి గూడెం మైలారం గ్రామాల నుండి 70 కుటుంబాలు తాటి నాగేశ్వరరావు తాటి భద్రయ్య ఆధ్వర్యంలో వారికి కండవాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలకు ఆహ్వానించామని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా రాయలంక గ్రామంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మాయదారి కాంగ్రెస్ పార్టీ బూటకపు మాటలు అబద్దాలతో ఎన్నో వాగ్దానాలు చేసి ఎన్నో మాయమాటలు చెప్పి గద్దెనెక్కి కుర్చుని ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆడబిడ్డలకు వివాహం చేస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానన్నది ఎక్కడికి పోయింది అని డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు స్కూటీలు ఏమయ్యాయి అని రైతుబంధు ఎటు పోయిందని 500 రూపాయలు గ్యాస్ బండ ఇస్తానని చెప్పి ఎవరికి ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ప్రజలకు అర్థమైందని ఇలాంటివి చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని వారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి పల్లెకు ప్రతి వాడకు ప్రతి ఇంట్లోకి మండలాలు పంచాయతీలు జిల్లాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా దగ్గరకు చేర్చింది ఒబిఆర్ఎస్ పార్టీ నేనని ప్రతి గ్రామంలో ప్రతి వాగు పైన బ్రిడ్జి లు సీసీ రోడ్లు తారు రోడ్లు చెరువులు కుంటలు ఎవరైనా చనిపోతే కనీసం భూమి లేనటువంటి వాళ్లకు ఇబ్బందులు పడకూడదని వైకుంఠధామాలు ఇలాంటివన్నీ ప్రజలకు ప్రతి ఒక్కరికి గుర్తుండేలా చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని అది మీ అందరికీ తెలుసునని ప్రతి రైతు వ్యవసాయ అభివృద్ధి దిశగా అడుగులు వేయడానికి రైతు ఎలాంటి ఆత్మహత్యలు చేసుకోకుండా రైతుబంధు రైతు బీమా ఇవన్నీ ఏర్పాటు చేసింది మా ప్రభుత్వమేనా కాదా అని మీ మనస్సాక్షి ని అడిగి తెలుసుకోవాలని ఇవన్నీ ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిటికీ ఎగనామం పెట్టిందని ప్రజలు ఇకనైనా తెలుసుకొని వచ్చే స్థానిక ఎన్నికలలో మళ్లీ మన బి ఆర్ ఎస్ పార్టీని అఖండ విజయంతో గెలిపించాలని బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు కోపరేటివ్ చైర్మన్ గొగ్గల రామయ్య బాబా లక్ష్మయ్య కృష్ణ ఆదామ్ నరేడ్ల ప్రవీణ్ యాసరపు బాబు హాఫీజ్ గ్రామ ప్రజలు రాయిలంక యూత్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం...

**- బొర్రా కేశవరావు**

**- డిసెంబర్ 26న సిపిఐ పార్టీ బహిరంగ సభ**

**- ప్రజలంతా ఐక్యంగా తరలిరావాలని పిలుపు**

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 25(ప్రభాతవార్త):



సిపిఐ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల సమితి సమావేశం తొట్టిపంపు గ్రామంలో శనివారం జరిగింది.సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యుడు బొర్రా కేశవరావు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేశవరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీకి ఉద్యమాలే ఆయుధమని.ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మం లో డిసెంబర్ 26 న జరుగుతున్న భహిరంగ సభకు ప్రజలంతా ఐక్యంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు జడ శ్రీను,సిపిఐ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి ఊకె నారాయణ,సిపిఐ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల నాయకుడు వలగాని రామకృష్ణ,సిపిఐ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో కిసాన్ కపాస్ యాప్‌పై అవగాహన సదస్సు..

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 25 :

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంలో మధిర వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులందరూ ఈ సీజన్ నుంచి పత్తిని సీసీఐ కేంద్రంలో అమ్మాలంటే కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన కపాస్ కిసాను మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు ఈ యాప్ లో రైతు యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకొని జిన్నింగ్ మిల్లులకు నిర్దేశించిన తేదీకి పత్తిని తీసుకువెళ్లి విక్రయించుకోవాలని ఆయన తెలిపారు పత్తి పంటలు వేసుకునే రైతులందరూ మీ మీ సంబంధిత ఏ ఈ ఓ ల దగ్గరకు వెళ్లి పంట నమోదును వెబ్సైట్లో మీ యొక్క మొబైల్ నెంబర్ సరిగ్గా ఉందో లేదో



చూసుకొని లేని ఎడల మీ మొబైల్ నెంబర్ ను సరిచేసుకోవాలన్నారు మొబైల్ నెంబరు సరిగా లేకపోతే పత్తి సీసీఎల్ లో అమ్ముకోవడానికి వీలు కుదరదని ఈ విషయాన్ని పత్తి రైతులందరూ గమనించాలని ఆయన సూచించారు వెంటనే మీ మీ క్లస్టర్ పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నెంబర్ సరి చేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస వ్యవసాయ విస్తరణ అధికారులు కార్తీక్ ,తేజ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

## - తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 25 :

ఇటీవలే కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాని ఆదుకోవాలని రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పేర్కొన్నారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి గోపాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన రోజు నుండి నేటి వరకు అధిక వర్షాభావం వల్ల పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని పెసర పంట చేతికి రాకుండా నేలపాలు అయిందనీ ఆయన తెలిపారు అంతే కాకుండా పత్తి ఎకరాకు రెండు మూడు క్వింటాలు మాత్రమే దిగుబడి రావడం జరిగిందని ,వరి ఎండు తెగులు వచ్చి పంట దెబ్బతిన్నది దిగుబడి వచ్చే అవకాశం లేదనీ ఆయన అన్నారు అరకొర దిగుబడులతో వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి దిక్కు తోచని స్థితిలో ఉందని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 రూపాయలు నష్టపరిహారం అందించాలనీ, రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించి బీమా డబ్బులు చెల్లించాలని , వారు డిమాండ్ చేశారు రైతు ప్రభుత్వం



చెప్పుకుంటున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు రైతుల గురించి పంట నష్టం గురించి ఎక్కడ మాట్లాడలేదని దేశానికి అన్నం పెట్టే రైతన్నని పట్టించుకోకపోతే వాళ్ళ బాధల్లో వాళ్ళ కష్టాల్లో ప్రభుత్వం పాలుపంచుకోపోతే ఈ ప్రభుత్వానికి మనుగడ ఉండదని వారు హెచ్చరించారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతాంగాని ఆదుకొని నష్టపరిహారాన్ని రైతులకు అందజేయాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో ఈ ప్రభుత్వానికి రైతాంగం తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు ఈ ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము మండల నాయకులు వత్సవాయి జానకి రాములు నాయకులు నన్నక కృష్ణమూర్తి, కాటబత్తిన వీరబాబు ,కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మడిపల్లి కిరణ్ బాబు ,పులి యజ్ఞ నారాయణ, గడ్డం కోటేశ్వరరావు ఆళ్ల మాధవరావు నున్న రామకోటయ్య ఖందరమైన కొండలు రావు రౌతు అప్పారావు నక్కనబోయిన శాంతారావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయిలో చింతకాని ప్రథమ స్థానం..

## - ఎంఈఓకి సత్కారం చేసిన రాష్ట్ర స్థాయి విద్యాధికారులు

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 25 :

రాష్ట్రస్థాయిలో విద్యార్థుల ముఖ హాజరులో చింతకాని మండలానికి ప్రథమ స్థానం దక్కింది శనివారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర జిల్లా విద్యాధికారుల సమావేశంలో చింతకాని ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రకటించిన రు ఈ సందర్భంలో మండలం ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషిచేసిన మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావును డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ రాధారెడ్డి ,ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్, రీజినల్ డైరెక్టర్ వరంగల్ సత్యనారాయణ రెడ్డి, టెక్ట్స్ బుక్ డైరెక్టర్ శ్రీనివాస వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి ప్రశంస పత్రం అందజేశారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అసిస్టెంట్ కలెక్టర్ లోకల్ బాడీ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీజా పర్యవేక్షణలో వారు సూచనలు సలహాలతో మండలాన్ని జిల్లా స్థాయిలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమాజ సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలి...

## - రాఘవపురంలో గాయత్రి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 25:

సమాజ సేవలో విద్యార్థులు భాగస్వాములై వాలంటీర్లుగా పని చేయాలని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ పేర్కొన్నారు మండలం పరిధిలోని రాఘవపురం గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక గా శిబిరం ప్రారంభోత్సవం ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు ఈ ప్రత్యేక శిబిరం లో విద్యార్థులు ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో గ్రామ ప్రజల సహకారంతో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్య నియమాలపై, చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఎస్ఐ వీరేందర్ మాట్లాడుతూ నేటి యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని, అవి పట్టణాలు దాటి పల్లెల్లో కూడా ప్రవేశించాయని వాటి వల్ల కలిగే అనర్థాలను గ్రామంలోని ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎన్.ఎస్.ఎస్ పీఓ



శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక శిబిరం ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో గ్రామంలోని సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కొంతైనా కృషిచేసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ ఏడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రత్యేక శిబిరం కు అవసరమైన సహకారాన్ని అందిస్తానని తెలియచేస్తూ విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొబ్బల విజయమ్మ, గ్రామ సెక్రటరీ, ఏ.ఎస్.ఐ, కళాశాల డైరెక్టర్ కె కుటుంబరావు, కళాశాల పీఓ ఎస్.జయప్రద, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపైన అవగాహన సదస్సు

బోనకల్, ప్రభాతవార్త :




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన మాదకద్రవ్యాల సేవనం దుష్పరిణామాలు నివారణ చర్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక పి హెచ్ సీ డాక్టర్.వేముల స్రవంతి హాజరవ ఆమె మాట్లాడుతూ కళాశాలను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల సేవనం యువతను నిర్వీర్యం చేస్తుందని ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, కుటుంబపరంగా ఎన్నో సమస్యలకు గురి చేస్తుందని తెలిపారు . విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వాటికి దూరంగా ఉంటూ మంచిగా చదువుకోవాలని మీ తల్లిదండ్రులకు , కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఉత్తమ విద్యార్థులు ఎదగాలని సూచించారు. స్నేహితులు ఎవరైనా ఈ మాదకద్రవ్యాలు సేవిస్తున్నారని గ్రహించినప్పుడు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారి ప్రవర్తనలో వచ్చే తేడాలను గమనించడం ద్వారా మాదకద్రవ్యాల సేవనం జరుగుతుందో లేదో తెలుసుకోవచ్చని తెలిపారు, మాదకద్రవ్యం సేవనానికి అలవాటు పడిన వారికి ఎడిషన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని వారి వ్యక్తిగత విషయాలను రహస్యంగా ఉంచుతారని తెలిపారు తెలియ మాన టోల్ ఫ్రీ నెంబర 14416 మరియు ఆంటీ నార్కొటింగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ మాదకద్రవ్య లను సేవనం ద్వారా విద్యార్థులు జీవితాన్ని నష్టపోతారని వాటికి దూరంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని మీరు అనుకున్న లక్ష్యాలను అందుకోవాలని తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు స్టూడెంట్ కౌన్సిలర్ కౌన్సిలర్ జి. జోనాథాన్ బాబు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి.తిరుపతి రావు , మరియు ఆంటి నార్కోటిక్ కమిటీ సభ్యులు పి. లక్ష్మి కాంతం , వి. రామా కృష్ణ, జి. ప్రియ కుమార్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ. రాజేంద్ర కుమార్ , డి. పద్మావతి ,యం రమేష్, యస్. రాజేంద్ర , ఎ యు యం కృష్ణ, గ్రంధా పాలకులు ఏ .మోహన్ , యు డి సి మదర్ సాహెబ్, జస్వంత్, బుజ్జమ్మ , అరుణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి పగ పట్టిందా ఆ కుటుంబం పై..

బోనకల్, ప్రభాతవార్త:



మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తాటికొండ అపర్ణ ఇంటర్మీడియట్ చదువుతుంది. అపర్ణకు గత కొంతకాలంగా ఆరోగ్యం బాగో లేకపోవడంతో వివిధ ఆస్పటల్ ను సంప్రదించారు ఇప్పటికే హాస్పటల్ గాను 10 లక్షల ఖర్చు వచ్చింది చివరిగా హైదరాబాదు తీసుకు వెళితే అపర్ణకు లివర్ ప్రాబ్లం అని సూచించారు ఆపరేషన్ గాను 30 లక్షల ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు కుటుంబ వరంగా పేదవారైనటువంటి వారు దాతలు ఎవరైనా సాయం అందిస్తే తమ యొక్క కూతుర్ని బతికించుకుంటానని తన యొక్క తల్లి చెప్పే ఆవేదన కంటతడి పెట్టిస్తుంది. తండ్రి లాజరు కూడా ప్రమాదానికి గురై ఆరు నెలల క్రితం మరణించడం జరిగింది. మనం చేసే సాయం చిన్నదైనా కావచ్చు కానీ ఒక ప్రాణానికి అది ఎంతో విలువనిస్తుందని మర్చిపోకండి అని వాళ్ళు ఆవేదనతో తెలపడం జరిగింది.

# విద్యను బలోపేతం చేసేందుకు అనేక సంస్కరణలు

**- ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

**- ఉద్దీపకం బుక్కు సక్రమంగా నిర్వహించకపోవడంతో పలువురు ఉపాధ్యాయులపై పిఓ ఆగ్రహం**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** గిరిజన చిన్నారులకు విద్యను బలోపేతం చేయడానికి ఎన్నో సంస్కరణలు చేపట్టడం జరిగిందని ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని కనీసం చిన్నారులు తెలుగు మరియు ఇంగ్లీషులో తమ పేర్లు రాసుకోలేని పరిస్థితి ఉందని ఉపాధ్యాయులు పిల్లలు రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని, ఉద్దీపకం టు వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా నిర్వహించనందుకు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇకముందు సక్రమంగా నిర్వహించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం దుమ్ముగూడెం మండలం లోని పెద్దనల్లబల్లి, గద్దరు గట్ట గిరిజన సంక్షేమ శాఖ జీపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు అధికారుల యొక్క పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు. పిల్లలు సరిగా రాయడం చదవడం పట్ల వెనుకబడి ఉన్నారని గ్రహించి కనీసం పిల్లలకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు తప్పులు రాయడం, ఇంగ్లీష్ పదాలు సరిగా రాయకపోవడం మరియు బాలశిక్ష పుస్తకాలలోని పాఠ్యాంశాలను చదవడంలో కొందరు పిల్లలు వెనుకబడి ఉన్నారని గ్రహించి ఉద్దీపకం వర్క్ బుక్ లోని సులభ మైన పదాలు పిల్లలు చెప్పలేకపోతున్నారని అందుకు ఉపాధ్యాయులు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా చూడాలని అన్నారు. సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, జీపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్స్ 2 తప్పనిసరిగా విద్యార్థులకు చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా పంపిణీ చేసిన ఉద్దీపకం వర్క్ బుక్స్ నిర్వహణ ఉపాధ్యాయులు పిల్లల చేత సరిగా చేయించ లేకపోవడం వలన పిల్లలు సరిగా చదవలేక రాయలేక పోతున్నారని అలాగే అక్షరాలను కూడా ఎవరు రాయలేకపోతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్ పిల్లల చేత రాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాధ హాస్పిటల్‌లో మెడికల్ షాప్ ప్రారంభం

**- ప్రారంభించిన పరిమి సోమశేఖర్**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచల పట్టణంలోని ఎల్‌ఐసి ఆఫీస్ సమీపంలో రాధా హాస్పిటల్స్ లో మెడికల్ షాపును భద్రాచలం డివిజన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిమి సోమశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో అత్యాధునిక సదుపాయాలతో ప్రసూతి సేవల కోసం ఒక మంచి ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఏజెన్సీ వాసుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అందుబాటులోనే మంచి సేవలు అందించాలని కోరారు. నాణ్యమైన మందులను మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ మాజీ అధ్యక్షుడు చల్లగుండ్ల నాగేశ్వరావు, సోమరౌతు శ్రీనివాసరావు, రాధా హాస్పిటల్స్ బాధ్యులు సీఈఓ డాక్టర్ అలీనా శాంతి, ఎండి రాజేష్ , కల్వకూరి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు వెంటనే ముగ్గు పోయాలి

**- సిపిఐ (ఎమ్మెల్) మా ఆస్టల్ ప్రజాపంద ఆధ్వర్యంలో ధర్నా, నిరసన**




**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం రామచంద్ర పేటలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు వెంటనే ముగ్గు పోయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో రామచంద్రుని పేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శనివారం కల్లూరు శంకర్ అధ్యక్షతన ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భద్రాచలం డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ రామచంద్రుని పేట గ్రామపంచాయతీలో 60 కుటుంబాలకు పైగా ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని నెలలు గడుస్తున్న పంచాయతీ కార్యదర్శి మంజూరైన ఇళ్లకు ముగ్గు పోయించడంలో నిరక్ష్యం వహిస్తున్నారని, అధికారులపై, పై అధికారులు చర్య తీసుకోవాలని వెంటనే ముగ్గు పోసి పనిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు చంద్రమ్మ, సోందే రాజకుమారి, పార్టీ డివిజన్ నాయకులు సున్న వీరభద్రం, రైతు సంఘం నాయకులు ముదిరాజు,కుంజ కన్నయ్య, రామ్ శెట్టి సరూప, రాణి,కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి

**- టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**భద్రాచలం ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ( ఎస్.ఐ.ఆర్ ) ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, ఐ టి డి ఏ పి ఓలను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా కలెక్టర్లు మరియు పిఓ. లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో పినపాక రిటర్నింగ్ అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మణుగూరు ఏఈఆర్ఓ నరేష్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త:** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా శనివారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో ఆవు పాలు పోసి, పసుపు కుంకుమల తోటి పూజలు చేసి, నిర్వహించారు. అదేవిధంగా ఉపవాసం దీక్షలను చేపట్టారు. దేవాలయాల్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అర్చనలు, విశేషాభి షేకాలు చేశారు. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థశిని నాగుల చవితి పండుగ జరుపుకోవడం మనందరి సంప్రదాయమని అర్చక స్వాములు వివరించారు.




# యువత ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

**- ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి**



**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** యువత రోడ్ల వెంబడి,ఇరుకు వీధులలో ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అతి వేగంగా వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు శనివారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అతివేగం వలన వాహనదారులు గాయాల పాలవడమే కాకుండా, ఎదురుగా వచ్చే ప్రయాణికులు, పాదచారులను ఢీకొని వారిని కూడా గాయాలపాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇలా రోడ్డు ప్రమాదాలకు గురై గాయపడినా కూడా కోలుకున్న అనంతరం చేసిన తప్పుకు శిక్ష అనుభవించక తప్పదని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా తమ వెంట అన్ని రకాల వాహన పత్రాలు ఉంచుకోవాలని, అవి లేకుండా రోడ్డుపై ప్రయాణం చేస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు.

# దేవాదాయ శాఖ నూతన కమిషనర్‌ను కలిసిన రామాలయం ఈవో



**భద్రాచలం ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హరీష్ ను భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు, దేవస్థాన అర్చకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా దామోదర్ రావు శ్రీ స్వామివారి శాలువాతో సన్మానించగా అర్చక స్వాములు ఆశీర్వచనం అందజేశారు. అదేవిధంగా స్వామివారి లడ్డు, ప్రతిమను బహుకరించారు.

# బెల్ట్ షాపులను అదుపు చేయండి

**- ఎక్సైజ్ శాఖకు దివ్యాంగుల సంఘం వినతి**

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** భద్రాచలం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖకు భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండ్ క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం సమర్పించారు. అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెరగడం వలన మందు బాబుల చిందులు ఎక్కువ అవుతున్నాయని, దీని కారణంగా దివ్యాంగులు బయట తిరగలేక పోతున్నారని వాపోయారు. నెల రోజుల వ్యవధిలోనే బెల్ట్ షాప్ నిర్వహణ పరిధిలో ముగ్గురు వికలాంగులను గుర్తుతెలియని వాహనాలు యాక్సిడెంట్ చేయడం జరిగిందని కల్తీ అక్రమ మద్యం తాగి యాక్సిడెంట్లు చేస్తున్నారని, మద్యం మత్తులో దుర్భాసలాడుతూ మానసిక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కావున బెల్ట్ షాప్ లను అదుపు చేయాలని, లేదంటే దివ్యాంగులందరు ధర్నాలు చేయక తప్పదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి అన్నం సత్తిబాబు, ఉపాధ్యక్షులు క్రిష్ణ శ్రీనివాస రావు,వాల్మీకి లు, అధ్యక్షులు కూటుకూరి సాయి రామ్, లక్ష్మీ నారాయణ, కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య, బుద్ధా శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు ఊరటనిచ్చిన జిఓ

## - పేదల కలల గృహానికి నూతన దిశ

## - 30 గజాల స్థలంలోనూ ఇ౹ నిర్మాణానికి అనుమతి

## - మేయర్ పునుకొల్లు నీరజ హర్షం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 25:**



ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఇందిరమ్మ ఇళ్లపై 30 గజాల స్థలంలో కూడా బి+1 ఇల్లు నిర్మించుకోవచ్చని అనుమతులివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేయర్ తన చాంబర్‌లో నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి, ఉప ముఖ్య మంత్రివర్యులు భట్టి విక్రమార్క గారికి, రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ఖమ్మం నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించాలనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి సంకల్పానికి అనుగుణంగా ఈ జి.ఓ. ఒక పెద్ద ముందడుగు అని మేయర్ పేర్కొన్నారు.అనంతరం ఖమ్మం కార్పొరేషన్ 32, 36వ డివిజన్లలో మేయర్ పునుకొల్లు నీరజ పారిశుద్ధ్య పర్యవేక్షణ పర్యటన చేపట్టారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, ఉమెన్స్ కాలేజ్ రజక వీధి ప్రాంతాల్లో జరుగుతున్న శుభ్రత పనులను పరిశీలించారు.36వ డివిజన్ పరిధిలో జరుగుతున్న గ్యాంగ్ వర్క్‌ను పరిశీలిస్తూ, నగర శుభ్రత, పరిశుభ్ర వాతావరణం కోసం ప్రతి శానిటేషన్ కార్మికుడు నిబద్ధతతో పనిచేయాలి. చెత్త సేకరణ, కాలువల శుభ్రత, రోడ్డుపై మట్టి కుప్పలు లాంటి అంశాలపై పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలగంగాధర్ తిలక్, సహాయ కమిషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి పరీక్షలో సత్తా చాటిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



హోమీ బాబా ఆటమిక్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంతో నిర్వహించబడిన (ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మాథెమాటిక్స్) పరీక్ష ఫలితాలలో ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్ లోని శ్రీచైతన్య స్కూల్ సి.ఓ.ఐ.పీ.ఎల్. కి సంబంధించిన 13 మంది విద్యార్థులు విజయం సాధించి ద్వితీయ స్థాయి పరీక్ష కు ( రీజినల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్) ఎంపిక కావడం అభినందనీయమని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు.ఈ పరీక్షలో 43 కట్ ఆఫ్ మార్క్ కాగా 59 మార్కులతో యామిని లక్షి ్మ అనే విద్యార్థిని అధిక మార్కులతో నిలవగా 50కి పైన ఐదుగురు విద్యార్థులు ఉన్నారని, ప్రతి ఒలింపియాడ్ పరీక్షలోను శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరుస్తారని మొత్తంగా తెలంగాణ శ్రీచైతన్యకి సంబంధించి 53 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డి.జి.ఎం. చేతన్ మాథూర్, పాఠశాల ప్రిన్సిపల్ టీ. ఎల్. యన్. శర్మ, డీన్స్ హరినాథ్ రెడ్డి, సత్యనారాయణ, కె.వి.ఆర్, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎన్నిక

**ఖమ్మం అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



నంద్యాల నరసింహారావు



రావులపాటి శ్రీనివాస్‌రావు

తెలంగాణ నాయిబ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష,కార్యదర్శులను రాష్ట్ర కమిటి శనివారంఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా అధ్యక్షులుగా ఖమ్మం పట్టణానికి చెందిన నంద్యాల నరసింహారావు, కార్యదర్శిగా రావులపాటి శ్రీనివాస్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లాలో నాయిబ్రాహ్మణుల సమస్యపరిష్కారంకోసం ఆహర్నిషలు కృషి చేస్తామని తెలిపారు.అదే విధంగా ఇతకార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో జిల్లా మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను నాయిబ్రాహ్మణ సంఘంసభ్యులు అభినందించారు.

# ఇందిరానగర్ పర్ణశాల సీతా రామాంజనేయ గుడిలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు జరుపుకున్న మహిళలు

**ఖమ్మం అక్టోబర్ 25 గాంధీ చౌక్ (ప్రభాతవార్త ):**





నాగుల చవితి పర్వదినాన్ని శనివారం ఇందిరానగర్ సీతా రామాంజనేయ గుడిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో ఆవు పాలు పోసి, పసుపు కుంకుమల తోటి పూజలు చేసి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విశేషాభిషేకం, అర్చనలు నిర్వహించడమైనది. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్దశిని నాగుల చవితి పండుగ జరుపుకోవడం మనందరి సంప్రదాయం. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, ఈవో వివి నరసింహారావు, అర్చకులు నారాయణ కృష్ణ కిషోర్, సిబ్బంది ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 రాష్ట్రస్థాయి బాలుర రెజ్లింగ్ (కుస్తీ) పోటీలను హైదరాబాద్ లోని వీరాభిమన్యు వ్యాయామశాల, గంగపుత్ర సంఘం, సజ్జీమండిలో ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించిన పోటీలలో హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరచి, రెండు సిల్వర్ మెడల్స్ను, నాలుగు బ్రాంజ్ మెడల్స్ను సాధించారని హార్వెస్ట్ విద్యాసంస్థల చైర్మన్ పి. రవిమారుత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అండర్ 19 బాలుర రెజ్లింగ్ క్రీడలు (కుస్తీ) విభాగంలో రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన వారి వివరాలను వెల్లడించారు.97 కె.జిల ఈవెంట్లో కె. హర్షమణి చరణ్ (ద్వితీయ సం) సిల్వర్ మెడల్ను,79 కె.జిల ఈవెంట్లో అమేష్ బహదూర్ సిల్వర్ మెడల్ను,,74 కె.జిల ఈవెంట్లో పి. జయదేవ్ , బ్రాంజ్ మెడల్ను,, 70 కె.జిల ఈవెంట్లో పి.శివతేజ నందన్ , బ్రాంజ్మెడలు,65 కె.జిల ఈవెంట్లో ఎ. విష్ణువర్ధన్ (ప్రథమ ) బ్రాంజ్ మెడల్ను,, 61 కె.జిల ఈవెంట్లో జి. యువరాజ్ (ప్రథమ సం) బ్రాంజ్మెడల్ను సాధించడం పట్ల వర్షం ఎక్కువ చేశారు. ప్రిన్సిపల్ ఆర్.పార్వతీ రెడ్డి వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్. వినయ్ కుమార్ను అభినందించారు.



# డీఎఫ్‌టీ అమలుపై అధ్యయనం

## - మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఖమ్మం పర్యటన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 25:**



మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఈరోజు ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి పరస్పర చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రెండు మున్సిపల్ సంస్థల అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై అనుభవాలు పంచుకున్నారు.మిర్యాలగూడ పట్టణంలో తాగునీటి ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందు, ఖమ్మం నగరంలో విజయవంతంగా అమలవుతున్న "తాగునీటి పథకం" (డీఎఫ్‌టీ – రోజంతా తాగునీటి సరఫరా) విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.శ్రీనివాస్ మరియు ఇంజినీరింగ్ అధికారులు రోటరీ నగర్, అల్లిపురం రోడ్డులో పర్యటించి ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా ఎలా జరుగుతోందో మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ఆరోగ్య విభాగం సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు.ఖమ్మం అధికారులు తాగునీటి పథకం అమలులో తీసుకున్న చర్యలు, పౌరులకు నాణ్యమైన నీరు అందించడంలో అనుసరించిన విధానాలు, సాంకేతిక పద్ధతుల గురించి వివరించారు. మిర్యాలగూడ కమిషనర్ తమ పట్టణంలో కూడా ఇలాంటి విధానంలో తాగునీటి పథకాన్ని ప్రారంభించేందుకు ఈ పర్యటన ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు.

# లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:** న్యాయం అందరికీ సమానమే అని దాన్ని పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి చంద్రశేఖర రావు అన్నారు. శనివారం ఖమ్మం పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ నీ ఆయన ప్రారంభించారు. వయోజన వృద్ధుల కోసం ఉచిత న్యాయం అందుబాటులో ఉంటుందని పార లీగల్ వాలెంటరీల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారని ఉచిత న్యాయ సేవలకై పారాలిగల్ వాలంటరీలను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆర్డిఓ నరసింహారావు మాట్లాడుతూ వయోవృద్ధులకు సంబంధించిన మెయింటెనెన్స్ మాత్రమే తమ పరిధిలో ఉంటుందని, భూతగాదాలు, గిఫ్ట్ డిడ్స్, జిల్లా కలెక్టర్ పరిధిలోకి వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలెంటరీ నాగమణి పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు

**- మణుగూరు చైతన్యం- డ్రగ్స్‌పై యుద్ధం ర్యాలీలో డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25ః





ప్రతిఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చైతన్యం-డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా మణుగూరు పట్టణంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సుతో పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించే విధంగా ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును సర్వ నాశనం చేసుకుంటున్నారని, ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉండడం, విక్రయించడం, ఉపయోగించడం నేరం అన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. ప్రధానంగా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాలన్ని చోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. తొలుత విద్యార్థులతో కలిసి ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ సెంటర్ నందు డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎస్సై నగేష్, మణుగూరు కోర్టు బార్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డి, శ్రీ విద్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనీలకంఠేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25ః



మణుగూరులోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో నగుల చవితి సందర్భంగా శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణంలో భక్తుల సౌకర్యార్థ నిర్మించిన బాత్ రూమ్స్ ను, మరుగుదొడ్లను ప్రారంభించారు. తొలుత ఆలయ కమిటీ ఛైర్మన్ కూచిపూడి బాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, అర్చకులు ప్రత్యేకంగా ఎమ్మెల్యే పాయంకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెల్త్ క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25ః




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి, వైద్య విభాగం ఆధ్వర్యంలో శనివారం మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషనల్ ఛారిటీ ట్రస్టు, శ్రీ సత్యసాయి ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపుల్లో డాక్టర్ సౌజన్య సుమారు 86 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రూపశ్రీ, కో-ఆర్డినేటర్ మారేశ్వరరావు, రాము, ఉదయ్, ఆయా పాఠశాలల నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సైబర్ సెక్యూరిటీపై అవగాహన కలిగి ఉండాలి.

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్25ః



ప్రతి ఒక్కరూ సైబర్ సెక్యూరిటీ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు అనేక రకాల మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. అందరూ సైబర్ హైజెనిక్ తప్పని సరిగా పాటించాలన్నారు. ఇందుగాను ప్రతిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత పావర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఏరియాలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(ఐటీ) యం. శ్రీనివాసరావు, డివై సీఐఎస్ఓ అండ్ మేనేజర్(ఐటీ) డీఎస్ నానా ఫడ్నవిస్, ఏరియా డీజీఎం (పర్సనల్) సలగల రమేష్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏఎస్ఓ వెంకటరామారావు, పీకేఓసీ పీఓ వీరభద్రరావు, మణుగూరు ఓసీ పీఓ ఈ. శ్రీనివాస్, డీజీఎంలు అనూరాధ, రాంబాబు, మధన్‌నాయక్, డీవైసీఎంఓ డాక్టర్ జ్యోతిర్మయి, నాగరమేష్, తిరుపతి, సాయిల సురేష్, శ్రీకర్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25ః



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో సమితి సింగారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రజాసంక్షేమ పథకాలు అందేలా కృషిచేయాలన్నారు. తొలుత నాయకులకు, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.




# ఆహార తయారీ పరిశ్రమలపై మహిళలకు శిక్షణ

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 25:



మండల కేంద్రంలో గల స్వశక్తి మండల సమైక్య కార్యాలయంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ వ్యాపార పథకంలో భాగంగా ఆహార పదార్థాల తయారీ, కొర్రమీను చేపల పెంపకంపై లబ్ధిదారులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సమ్మక్క హాజరై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార తయారీ యూనిట్ పథకంతో గ్రామీణ మహిళలు, సూక్ష్మ పారిశ్రామిక వేత్తలకు ఆత్మ నిర్భరత కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి వివరించారు. ఆహార పదార్థాల విలువ ఆధారిత ఉత్పత్తులు, చేపల పెంపకం వంటి రంగాల్లో అవకాశాలు, రుణ సౌకర్యాలు, మార్కెట్ అనుసంధానంపై సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, కరకగూడెం ఏపీఎం వినోద్ క్రాంతి, పినపాక ఏపీఎం విజయ, సీసీఎస్ ప్రసాద్, సాంబశివరావు, వెంకటలక్ష్మి, వివోఏలు పథకానికి సంబంధించిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శతాబ్ది వేడుకలను విజయవంతం చేయండి

**- ఖమ్మంలో భారీ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోవాలి**

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి**

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 25:

డిసెంబర్ 26 న ఖమ్మంలో 5 లక్షల మందితో జరుగనున్న సిపిఐ భారీ బహిరంగ సభ ను జయ ప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం జరిగిన మండల కార్యవర్గ,ముఖ్యుల సమావేశం కామ్రేడ్ కోయకుంట్ల రమణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సరెడ్డి పుల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఖమ్మంలో డిసెంబర్ 26 న నిర్వహించే సిపిఐ శత జయంతి ముగింపు వేడుకల కోసం ఇప్పటినుండే గ్రామ గ్రామాన కరపత్రంతో సిపిఐ 100 సంవత్సరాలు చరిత్ర ను వివరిస్తూ ప్రచారం కొనసాగించాలని,ప్రచారం చేస్తూనే బహిరంగ సభకు వెళ్ళటానికి అవసరమయ్యే నిధులు సమకూర్చుకోవాలన్నారు.అందులో భాగంగా జానాసేవదళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 3 రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు.బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు, మహిళలు, యువకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కర్షకులు, గిరిజనులు అన్ని వర్గాల ప్రజలు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా, జాతీయ నాయకులు, సుమారు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని,సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గద్దం మనోహరాచారి, పత్తిపాటి నాగేశ్వరరావు,తంగిల్లపల్లి వెంకన్న, మన్నెం ఐలయ్య, కారం సురేష్,రమేష్,పళ్ళ నాయుడు, వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.



## తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**- ఏఐకేఎంఎస్ నాయకులు మోతిలాల్**



**ఇల్లందు రూరల్, అక్టోబర్, 25 ప్రభాతవార్త :**

మొక్కజొన్నలు వర్షానికి తడిసిపోయాయని రైతులకు అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు మోతిలాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మర్రిగూడెం, కోమారారం, పోలారం ,పోచారం, బోయ తండా గ్రామాలలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తడచిన మొక్కజొన్నలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షానికి తడిసి మొక్క జొన్నలు మొలకలు వచ్చాయని, వ్యాపారస్తులు తడిసింది అనే కారణంతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. మండలంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించి ప్రభుత్వం మద్దతు తో కొనుగోలు చేయాలన్నారు. లేకుంటే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూడు మాలు, బానోతు సంతు, జోగా కృష్ణ, నరసయ్య, ఇరుప భద్రయ్య, మల్లెల కృష్ణ, దేవా, మూడు రాములు, బోడ రామకృష్ణ, కాంపాటి ధర్మయ్య, పద్మ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీతో కొండంత అండ

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, అక్టోబర్, 25 ప్రభాతవార్త :**





కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడపడుచులకు కొండంత అండ గా ఉంటూ భరోసానిస్తున్నాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ వర్గానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ .44,51,104ల కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులు కూడా కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. చెక్కు తీసుకున్న లబ్ధిదారులు బ్యాంకుల్లో వేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్ రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం ,సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల పథకాలు ప్రజలకు దరిచేరడంలో కొంతమంది ఆలస్యం అవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇంటింటికి చేరుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని లక్ష ్యంతో సన్న రకం వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఇందుకోసం సన్న రకాలకు బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కోట రవికుమార్, ఇల్లందు డిఎస్పి చంద్రబాను, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ యదల్లపల్లి అనసూయ, దొడ్డ డేనియల్ , నాయకులు మడుగు సాంబమూర్తి ,పులి సైదులు, మాజీ మండల వైస్ ఎంపీపీ మండల రాము,జాఫర్, కిరణ్, సూర్యం, సదానందం, రమేష్ గౌడ్ , తాటి బిక్షం, సుదర్శన్ ,మాజీ సర్పంచులు , మాజీ ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల సందర్బంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీ



***గుండాల, అక్టోబరు 25 ప్రభాతవార్త:*** మండలంలోని నర్సాపురం సమీపంలో సీఐ రవీందర్, ఎస్సై సైదా రవూఫ్ లు సిబ్బందితో కలిసి శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగం గా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమా చారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని తెలిపారు. గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

## డ్రగ్స్‌పై యుద్ధంలో ప్రజలు భాగస్వాములు కావాలి: సిఐ రవీందర్

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 25 ప్రభాతవార్త :**



డ్రగ్స్ పై యుద్ధంలో ప్రజలు భాగస్వాములు కావాలని, గుండాల సీఐ లోడిగ రవీందర్ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పిలుపులో భాగంగా చైతన్యండ్రగ్స్ యుద్ధ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని కొమరారం గవర్నమెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా పోలీసులు చేపడుతున్నటువంటి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గాని, విక్రయిస్తూ గానీ, సేవిస్తూ ఉన్నట్లయితే అట్టి సమాచారాన్ని తెలియజేయాలన్నారు. అనంతరం యువత ,స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోమారారం ఎస్సై నాగుల్ మీరా, పాఠశాల ప్రిన్సిపల్ ఎం. కృష్ణయ్య ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసుల సైకిల్ ర్యాలీ



***ఇల్లందు, అర్బన్, అక్టోబర్, 25 ప్రభాతవార్త:*** పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా ఇల్లందు డీఎస్పీ చంద్రభాను ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల వారి త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రజలకు తెలియజేశారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీస్ పనిచేస్తుందన్నారు. అమరులైన పోలీస్ సేవలు మరవలేమన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు సూర్యం, హసీనా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## యాంటీ డ్రగ్స్ రాష్ట్రంగా మార్చాలి..




**ఇల్లందు టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

యాంటీ డ్రగ్స్ రాష్ట్రంగా తెలంగాణను మార్చాలని యాంటీ డ్రగ్స్, ఇంపాక్ట్ ట్రైనర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జూనియర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. మద్యపానానికి, డ్రగ్స్ కు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తోర్తి జాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాలం ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై బలమైన ఉద్యమాలు

**- టేకులపల్లి మండల బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ లక్కినేని సురేందర్ రావు**



**టేకులపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయంత వరకుబీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేంతవరకు బలమైన ఉద్యమాలు చేయాలని టేకులపల్లి మండల బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ లక్కినేని సురేందర్ రావు పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు శనివారం 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం సమావేశం అయ్యారు. మండల బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా గ్రామాలలో తిరిగి బీసీ రిజర్వేషన్ కోసం అందరిని కలుపుకొని పోరాటాన్ని ఉధృతంగా చేయాలన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్ను అమలు చేసేదాకా పోరాడాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలంటే రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఆమోదం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. దేశంలో ఎవరు రాజ్యాధికారంలోకి రావాలన్నా అత్యధికంగా ఉన్న బీసీలే కారణమని చెప్పారు. బీసీలంతా కలిసికట్టుగా పోరాడి రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని వృధా చేస్తున్న కాంగ్రెస్

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు**

**!!బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్**

**గుంతల వద్ద బిఆర్ఎస్ నాయకుల సెల్ఫీ**

*దమ్మపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం నాసిరకం పనులతో ప్రజాధనాన్ని వృధాచేస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పేర్కొన్నారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ ఇచార్జి, మాజీఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శనివారం దమ్మపేటలోబిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం దమ్మపేట జయలక్ష్మి టాకీస్ వద్ద చిన్నపాటి తాకిడికి పడిపోయిన సెంట్రల్ లైటింగ్‌స్తంభాన్ని పరిశీలించి అదే మార్గంలో ఉన్న గుంతల వద్ద



గుంతలతో సెల్ఫీకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌ప్రభుత్వంలో సుభిక్షంగా ఉన్న గ్రామాలు నేడు అవినీతిలో కూరుకు పోయాయని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఎప్పుడు ఈ కాంగ్రెస్‌ప్రభుత్వానికి బుద్ధి చెప్దామా అని గ్రామాల్లో ప్రజలు సిద్ధంగా ఉన్నారనిఅన్నారు. దమ్మపేట మండల కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే ఒక మంచిఆలోచనతో ఆ నాటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కేసీఆర్‌దృష్టికి తీసుకువెళ్లి రూ.5కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు మంజూరుచేయించి పనులను 2023లో ప్రారంభించారని కానీ ఈ అసమర్థ ప్రభుత్వం నాసిరకపుపనులు చేస్తూ ప్రజా ధనాన్ని వృధా చేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చి2 సంవత్సరాలు అవుతున్నా ఇంకా గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పడి ఏడవడమేసరిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరావు, దారామల్లిఖార్జున రావు, సోయం విరభద్రం, అంకత ఉమ మహేశ్వరావు, జలగం వాసు, దారాయుగుందర్, రావుల శ్రీనివాసరావు, అబ్దుల్ జిన్నా, గాజుబోయిన ఏసుబాబు

# జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులను కలిసిన మద్దిశెట్టి

*దమ్మపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు బాటోత్ హుస్సేన్ నాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ దమ్మపేట మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ శనివారంమర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి మాట్లాడుతూదమ్మపేట మండలంలోని మొండివర్రె గ్రామానికి చెందిన సుమారు 350 మంది ఎస్టీగిరిజనులు గత 150 సంవత్సరాలుగా మూడు తరాలుగా సాగు చేసుకుంటున్న భూములకుకరెంటు సదుపాయం కల్పించాలనే విన్నపాన్ని కమిషన్ సభ్యునికి ఆయనసమర్పించారు. గిరిజనులు 28 మంది పేరుమీద ప్రభుత్వానికి డీడీలు తీసి, కరెంటు



స్తంభాలు, వైర్లు ఏర్పాట్లు పూర్తయ్యాయి అయినప్పటికీ ఇప్పటివరకుమోటర్ కనెక్షన్లు ఇవ్వకపోవడంతో సాగు పనులు నిలిచిపోయాయని వివరించారు. ఈసమస్యపై గతంలో కూడా జాతీయ ఎస్టీ కమిషన్ నుంచి భద్రాద్రి కొత్తగూడెంజిల్లా రెవిన్యూ, ఎలక్ట్రికల్ శాఖలకు సూచనలు వెళ్లినా, ఇప్పటివరకు తగినచర్యలు తీసుకోలేదని తెలిపారు. గిరిజనుల జీవనాధారమైన ఈ భూములకు తక్షణంవిద్యుత్ మోటర్ కనెక్షన్లు ఇవ్వాలని, సంబంధిత అధికారులను ఆదేశించాలనికోరారు. ఈ విషయం మీద విచారణకు స్వయంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ఈవారంలో దమ్మపేట మండలం మొండివర్రె గ్రామానికి వస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమలో చీకటి శ్రీనివాసరావు, కాసిని నాగేంద్ర, జక్కా సత్యనారాయణ, పాండ్ల ప్రసాద్, బేతం మహేష్, పూచీ రవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణలో భాగంగా కార్డన్ సర్చ్

**గృహాలకు క్షుణ్ణంగా తనిఖీలు జరిపి పోలీస్‌లు**

**డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన**

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు డ్రగ్స్ మహమ్మారినిర్మూలించడానికై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పట్టణంలో కార్డన్‌సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. "చైతన్యం 2025 డ్రగ్స్ పైయుద్ధం" కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని వడ్డెర బజార్ కాలనీవద్ద నాకాబంది, కార్డెన్ అండ్ సెర్చ్ జరిపి సోదాలు



జరిపారు. ఈతనిఖీల్లో సరైన కాగితాలు లేని సుమారు 70 మోటార్ సైకిల్స్, 4 ఆటోలు, 4కారులు, ఆరు ట్రాక్టర్లు, రెండు లారీలను సీజ్ చేశారు. బెల్టు షాపులనుసోదా చేసి సుమారు 16 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగావడ్డెర బజార్ వాసులందరికీ డ్రగ్స్ వలన కలిగే అనర్ధాల గురించి వివరించిచైతన్య



పరిచారు. డ్రగ్స్ నివారణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ పి నాగరాజు, ఎఎస్ఐలుయయాతి రాజు, అఖిల, శ్రీరామమూర్తి, సాయి కిషోర్‌రెడ్డి సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవితి పండుగ

*నాగేంద్రునికి భక్తుల ప్రత్యేక పూజలు*

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నాగులచవితి పర్వదినాన్ని శనివారం అశ్వారావుపేటలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వినాయకపురం, నారాయణపురం, ఆసుపాక, అచ్యుతాపురం, తిరుమలకుంట, నారంవారిగూడెం, ఉసిర్లగూడెం, మామిళ్ళవారిగూడెం, నందిపాడు, అనంతారం, ఊట్లపల్లి తదితర గ్రామాలలో నాగుల చవితి వేడుకలు జరిగాయి. ఈ



నేపధ్యంలో భక్తులు తలస్నానాలు ఆచరించి నాగేంద్రునికి ప్రీతిపాత్రమైనఆవుపాలు, కోడిగ్రుడ్లు, ప్రసాదాలను తయారుచేసి పుట్టల వద్ద నాగేంద్రునికి పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగేంద్రునికి నైవేద్యాలు సమర్పించిమొక్కుబడులను చెల్లించుకున్నారు.




## నేడు రైతు నేస్తం పురస్కారం అందుకున్న ఆలపాటి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ ఫెడ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ రైతు నేస్తం పురస్కారం అందుకోనున్నారు. నేడు హైదరాబాద్ స్వర్ణ భారతి ట్రస్ట్ భవన్ లో నిర్వహించే కార్యక్రమంలో రైతు నేస్తం, ముప్పవరపు పౌండేషన్ సంయుక్తంగా అందించే అవార్డును మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదగా పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా రైతులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చేతికొచ్చిన పంట రైతుకు దక్కేనా !

**అధిక వర్షాలతో వరి పంటకు తెగులు దిగులు చెందుతున్న రైతాంగం**





*దమ్మపేట రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :*

మండల వ్యాప్తంగా కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో రైతుకు కంటి మీద కునుకు లేకుండా పోతుంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి దక్కే పరిస్థితి లేదు. దమ్మపేట మండలంలో అధికంగా వరి సాగు ఎక్కువ. సుమారు వరి 11 వేల ఎకరాలు, పత్తి 200 ఎకరాలు, చెరుకు 160 ఎకరాలు, వేరుశెనగ 370 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు భారీ వర్షాలతో నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. దీనితో చేతికి అంది వచ్చిన పంట రైతులకు దక్కే పరిస్థితి లేదు. గత సంవత్సరం ఎకరాకు 35, నుండి 40 బస్తాల వరకు వరి దిగుబడి వస్తే ,నేడు భారీ వర్షాలతో ఆ పరిస్థితి లేదు. అధిక వర్షాలతో తెగులు సోకి దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఎకరాకు 20, నుంచి 25 మస్తాలు దిగుబడి వస్తుందో లేదోనని రైతు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలకు పత్తి ,చెరుకు, వేరుశనగ నీట మునిగి దిగుబడి తగ్గి రైతులు నష్టాలు ఎదుర్కొంటున్నారు. అధిక వర్షాలతో సాగు చేయాల్సిన వేరుశనగ వర్షాలతో మొక్క విత్తటానికి ఆలస్యమవుతుంది. వర్షాలతో ఒకపక్క కూలీలకు పని లేకుండా పోయింది. దినసరి కూలీ చేసుకుని జీవనం సాగించే కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడుతున్నాయి. ఒకపక్క గింజ పాలు పోసుకునే దశలో ఉండగా, కొంత వరి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో నీట మునిగి ధాన్యం రాలటమే కాకుండా పంటపై నీరు చేరి మొక్కలు కుళ్ళి రైతులు నష్టపోతున్నారు. వచ్చిన పంట చేతికి అందక దిగుబడి తగ్గి తెచ్చిన అప్పులు తీరుతాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట ఇంటికి చేరే సమయంలో అకాల వర్షాల నుంచి పంటను రక్షి ంచుకోలేక రైతులు కన్నీరు, మున్నీరు అవుతున్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. గట్ల సర్వేశ్వరరావు రైతు దమ్మపేగత సంవత్సరం వరి పంట సాగు లోఎకరాకు 25 నుంచి 30 బస్తాలు దిగుబడి వచ్చిందన్నారు. నేడు ఆ పరిస్థితి లేదని అధిక వర్షాలతో వరి నీట మునిగి తెగులు సోకి దిగుబడి తగ్గి నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. పంట కోతకొచ్చిన చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడి తగ్గి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా బిఆర్ఎస్‌అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు ఆదేశాలమేరకు ఆదివారం) పట్టణంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యవరపుసంపూర్ణ తెలిపారు. స్థానిక రింగ్‌రోడ్‌సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరుగుతు జెండా ఆవిష్కరణకార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో..నాగుల చవితి వేడుకలు

*ఏన్కూరు,అక్టోబర్ 25, ప్రభాత వార్త*

కార్తీక మాసంలో నాగుల చవితి ని జరుపుకోవడం విశేషం.దీపావళి అమావాస్య త ర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్దశిని నాగుల చవితి పండుగ అంటారు.ప్రకృతి మాన వ మనుగడకు జీవనాధారమైనది.కనుక దానిని దైవ స్వరూపంగా భావించి మన పూర్వీకులు..చెట్టును..పుట్టను..రాయిని రప్పని..కొండను..కోనను..నదిని..పర్వ తాన్ని ఇలా సమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకుంటూ పూజిస్తూ వస్తు న్నారు.ఇది మన భారతీయ సంస్కృతిలోని విశిష్టత నిశి తముగా పరిశీలిస్తే అందు లో భాగంగానే.. నాగుపామును కూడా నాగరాజుగా..నాగదేవత గా పూజిస్తూ వస్తు న్నారు.నాగుల చవితి పర్వదినాన్ని ఏన్కూరు మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా



మహిళలు వేకువ జామునే నిద్ర లేచి..ఇండ్లను శుభ్రపరచుకొని..తలంటు స్నానాలు ఆచరించి..ఆయా గ్రామాల సమీ పంలో ఉన్న పుట్టలలో ఆవు పాలు పోసి..నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఏ నుకూరు మండలంలోని రేపల్లెవాడనాచారం గ్రామాల మధ్య వీరభద్ర స్వామి గుట్ట పై వెలిసిన శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి..పద్మావతి అమ్మవారి దేవాలయంలో..గా ర్లఒడ్డు గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో..హిమాంనగర్ గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోని పుట్టల్లో మహిళలు ఆ వు పాలు పోసి.. నువ్వుల పిండి..కొర్రలు పిండి..సజ్జలు పిండి..వడపప్పు..పచ్చి శన గలు నైవేద్యం పెట్టి పూజలు నిర్వహించారు.తమ జీవితాలు సుఖ సంతోషాలతో ఉండాలని నాగేంద్రుడిని వేడుకున్నారు.పిల్లలు లేని వారు తమకు సంతానం కలగా లని పుట్టలకు నీళ్ల దనిపోసి..పొట్టలో పాలు పోసిన అనంతరం పొట్ట మీద పసుపు కుంకుమ చల్లి తమ కోరికలు నెరవేర్చాలని మొక్కుకున్నారు.పుట్టలదగ్గర చిట్టి చి న్నారి పిల్లలకు చెవి పోగులు కుట్టించారు.అదేవిధంగా అయ్యప్ప స్వాములు పుట్ట లో ఆవు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# మొక్కజొన్న సాగు రైతులకు ఎంతో లాభదాయకం..

*ఏన్కూరు,అక్టోబరు 25, ప్రభాతవార్త*

:మొక్కజొన్న సాగు రైతుకు ఎంతో లాభదాయకమని వైరా వ్యవసాయ శాఖ ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు.మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట రైతు వేది క నందు మొక్కజొన్న విత్తనోత్పత్తి పంట వేసే రైతులకు ఆమె అవగాహన కల్పించా రు.మొక్కజొన్నలో కాల పరిమితిని బట్టి దీర్ఘకాలిక..మధ్యకాలిక..స్వల్ప కాలిక రకా లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఖరీఫ్..రబీ సీజన్లో ఈ పంటను విజయవంతం గా పండించవచ్చని..మొక్కజొన్న సాగు కోసం సారవంతమైన..నీరు బాగా ఇంకిపో యే నేలను ఎంచుకోవాలని ఆమె అన్నారు.ఒండ్రు నేలలు..ఎర్ర ఇసుక నేలలు అ త్యంత అను వైనవి కాబట్టి రైతులు ఎప్పుడు అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంచు కొని సరియైన విత్తన మోతాదులో వరుసలో విత్తనాలు నాటుకోవాలని..వరుసల్లో నాటడం వల్ల స్థిరమైన తేమ..పోషకాలు అందజేయడం సులభమవుతుందన్నా రు.రైతులు తప్పని సరిగా ఏజెంట్ వద్ద నుండి అగ్రిమెంట్ బాండ్ తీసుకోవాలని న వంబర్ చివరివారం కెల్లా విత్తనం విత్తుకోవాలని ఆమె అన్నారు.పత్తి రైతులు తమ పంటను సీసీఐ కొనుగోలు కేంద్రం



వద్ద మాత్రమే అమ్ముకోవాలని దళారులకు అమ్ము కొని మోసపోవద్దని కపాస్ కిసాన్ ఆప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఆరోజు మాత్ర మే పత్తిని అమ్ముకోవడానికి సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలని రైతుల కు ఆమె సూచించారు..మండలంలోని పలు ఎరువుల మరియు పురుగుమందుల దుకా ణాలను ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు.ముందుగా దుకాణాల్లోని సరుకు ని ల్వ.. అమ్మకాల రిజిస్టర్లను ఆమె పరిశీలించారు. దుకాణాలలో ఉన్న ఎరువులను త నిఖీ చేశారు.ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణ దారులను ఆమె హెచ్చరించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి కరుణ శ్రీ మాట్లాడు తూ.. గ్రామాలలో తిరుగుతూ ఎరువులను..పురుగుమందులను..విక్రయించ కూడ దని అలా ఎవరైనా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు.మారుమూల గ్రా మాలలో ఎవరైనా రైతులకు ఎరువులు..పురుగు మందులు వి క్రయిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు..పోలీస్ శాఖ అధికారు లు సమాచారం ఇవ్వాలని ఆమె తెలిపారు.రైతులు వ్యవసాయ శాఖచే లైసెన్స్ పొం దిన దుకాణంలోనే ఎరువులను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. రైతులకు ఎరువులు అమ్మ కుండ దుకాణాలలో నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టించిన లేదా అధిక ధరలకు విక్రయించిన సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఆమె అన్నారు.ఫెర్టిలైజర్ వ్యాపారులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిం చరాదని..ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని..స్టాక్ రిజిస్టర్ ప్రకారమే దుకాణాలలో ఎ రువులు ఉండాలన్నారు. స్టాక్ వివరాలను రైతులకి అర్థమయ్యే రీతిలో నోటీస్ బో ర్డు పై ప్రదర్శించాలన్నారు.ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు,వ్యవసాయ విస్తరణ అధికారి భవ్య శ్రీ, రైతులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

### పాత శివాలయంలో భక్తుల సందడి

*అక్టోబర్ 25 వైరా (ప్రభాతవార్త)*

వైరాలోకార్తీక చతుర్థి శనివారం నాగుల చవితి పురస్కరించుకొని వైరా పాత శివాలయం శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయం. పల్లిపాడు స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహిళలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తిశ్రద్ధలతో ఉన్న పుట్టలో మహిళలు పురుషులు పిల్లలు పాలు పోసి పూజించారు.ఇంట్లో సుబ్రమణ్య స్వామికి పిండి దీపం పెట్టి నాగుల చవితి విశిష్టత అంతా పుట్టలో పాలు పోయడంలో ఉందని నమ్మకంతో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆ తరువాత పుట్టకు ఐదు ప్రదక్షి ణాలు చేసి నమస్కా రం చేశారు. ఈ రోజున పుట్టలో పాలు పోస్తే సంతానం లేని దంపతులు కు సంతాన ప్రాప్తి కలుగుతుందని నాగదోషం రాహుతూ దోషం



తొలగిపోతాయని విశ్వాసంగా పాలు పోశారు. ధర్మ సింధు గ్రంధ ప్రకారం సూర్యోదయానికి తిధి నక్షత్రం ఉంటే ఆ పండుగను ఈరోజు జరుపుకోవడం ఆచారం కాగా ఉదయానికి చవితి ఉండటంతో శనివారమే నాగుల చవితి నిర్వహించారు ఈ సందర్భంగా శనివారం పురోహితులు కేతముక్కలు సురేష్ శర్మ నిర్ణయించిన ప్రకారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పుట్టల వద్దకు భక్తులు కుటుంబ సమేతంగా వెళ్లి పూజలు చేసి శివాలయంలో అభిషేక కార్యక్రమం నిర్వహించారు నాగుల చవితి సందర్భంగా పూజా సామాగ్రి పూలు పండ్లు నాటు కోడిగుడ్లు ధరలు అమాంతం పెరిగాయి. వైరాలో పాత శివాలయంలో ఉన్న నాగేంద్ర స్వామి పుట్టకు నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల ఉపవాసం ఉండి నాగేంద్రుడికి పాలు ప్రసాదాలు సమర్పించారు రాత్రి జాగారం చేసి ఆదివారం తెల్లవారుజామున సద్దిపాలు పోసి ఉపవాస దీక్ష విరమిస్తారు. నాగుల చవితి పూజలఅనంతరం ఆలయాల్లో శివునికి అభిషేక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.




## మాదకద్రవ్యాల వాడటం మానండి.





*వైరా అక్టోబర్ 25(ప్రభాత వార్త)*

సమాజంలో చెడు పరిణామాలకు దారితీస్తున్న మాదిక ద్రవ్యాల వాడకాన్ని నిరోధించడానికి వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు శనివారం కళాశాలలో వినూత్న కళారూపాల ద్వారా ప్రదర్శనలు చేసినట్టు వైరా పట్టణ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి తెలిపారు. ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, పొగాకు, గంజాయి సిగరెట్లు వాడకం విపరీతంగా పెరిగిపోతున్న పరిస్థితులలో వాటినరికట్టడానికి ప్రభుత్వం మరియు పోలీసు వారు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా తమ వంతు కర్తవ్యం గా కళాశాల విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల వాడటం వల్ల జరుగుతున్న నష్టాలను. వారి కుటుంబంలో చెడుపరిణామాలను వారి తల్లిదండ్రులు కష్టాలను అందరికి అర్థమయ్యేటట్లు విద్యార్థుల చేత కళారూపాలను ప్రదర్శింపజేసినట్లు తెలిపారు. విద్యార్థులు చాలా చక్కగాఈ కార్యక్రమంలో పాల్గొని పలుకళారూపాలనుప్రదర్శించినట్లు తెలిపారు.సభ్యులుఏజీఎంసి ప్రసాద్ బాబు, మరియు స్వప్న మిగతా అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మేదర వెంకట ముత్యం పాడిన పాటలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా కళాశాల బాలికలు కు వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ సంబంధించిన అంశాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కవిత, రమాదేవి విద్యార్థినిలకు తెలియజేశారు.

## వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి రూ 15 కోట్లు నిధులు మంజూరు

*వైరా అక్టోబర్ 25 (ప్రభాతవార్త)*




వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర మున్సిపల్ శాఖ రూ 15 కోట్లు నిధులు మంజూరు చేసింది. రూ 15 కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ నిర్వహించవలసి ఉంది. రాష్ట్ర పురపాలక శాఖ సూచనల మేరకు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వైరా మున్సిపల్ శాఖ అధికారులు నాయకులతో సమీక్షి ంచి రూ 15 కోట్లతో పంపించిన ప్రతిపాదనలకు మంజూరు లభించింది మున్సిపాలిటీలో అత్యంత కీలకమైన 5.9.12.13పరిధిలో వచ్చే కమ్మవారి కళ్యాణ మండపం నుంచి కెవి సీఎం మీదుగా వెళ్లే సత్రం బజార్ రోడ్డు అభివృద్ధి డ్రైనేజీలు నిర్మాణానికి రూ 6 కోట్లు. డంపింగ్ యార్డ్ కు వెళ్లే సీసీ రోడ్లు కల్వర్టులు డంపింగ్ యార్డ్ నిర్మాణానికి రూ 4.75 కోట్లు. పాత కూరగాయల మార్కెట్ షెడ్లు నిర్మాణానికి రూ 45 లక్షలు, స్వచ్ఛ ఆటోలు వాటర్ ట్యాంకు కొనుగోళ్లకు రూ 50 లక్షలు, వైరా లో అదనపు కరెంటు స్తంభాలు ఏర్పాటు, ఎల్ఈడి లైట్లు కొనుగోళ్లకు రూ 50 లక్షలు, వైరాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉన్న మధిర జగ్గయ్యపేట వెళ్లే రోడ్డు సమీపంలో జాతీయ ప్రధాన రహదారిపై క్రాస్ రోడ్ అభివృద్ధికి రూ 50 లక్షలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం మరుగుదొడ్లు పెయింటింగ్ లకు రూ 30 లక్షలు, స్టాక్ యార్డ్ నిర్మాణానికి రూ 40 లక్షలు, బస్సు షెల్టర్ నిర్మాణానికి రూ 25 లక్షలు, అదేవిధంగా ఐదో వార్డులో కూరగాయల మార్కెట్ మీదగా ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి రహదారిలో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి రూ 85 లక్షలు, మున్సిపాలిటీలో ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులు నిర్వహణకు రూ 80 లక్షల ను మంజూరు చేసింది. వైరా పురపాలక వరద పూర్తిగా ప్రవహించే సత్రం బజారుకు డ్రైనేజీ లేకపోవడంతో ముప్పు ప్రాంతంగా మారింది. 12 వార్డులో ఈ సమస్య నివారణకు రూ 6 కోట్లు కేటాయించారు ఈ నిధులు మంజూరు పట్ల 12వ వార్డు ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# లింగాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో డీసీఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రారంభించిన ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా చౌదరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, ఏవో రూప, డీసీఎంఎస్ మేనేజరు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరపల్లి నాగమణి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మద్దినేని శ్రీనివాసరావు, గోపాల్ రావు, మోహన్



రావు, బిరవల్లి యోహాన్, రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వాయుగుండం మారడంతో రైతులు ఆందోళన

**కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం గా మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు దీని ప్రభావంతో గత రెండు రోజుల నుంచి ఓ మోస్తారు వర్షాలతో పెట్టుబడులు కోల్పోవాల్సి వస్తుందని అన్నదాతలు వాపోతున్నారు. పొట్ట దశ నుంచి కంకులు గట్టిపడే దశలో ఉన్న మరికొన్ని వరి పొలాల్లో వరి నేల వాలిందని మరికొన్ని గ్రామాలలో వరి కోసి కల్లాలలో ఆరబోశారని ఈ సమయంలో అన్ని విధాలుగా చేతికందే దశలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- మెట్ట మాగాణి రైతుల్లో గుబులు...**

చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, లింగాల, చంద్రుపట్ల, రఘునాథ్ గూడెం తదితర గ్రామాలలో చురుపట్ట కంకులు, గట్టిపడే దశలో ఉన్నాయి ఈ సమయంలో ఈదురుగాలులు తో ఒరిపాయలు వరి పైరు కొన్ని పొలాల్లో నేలవాలగా మరికొన్ని ఈ భారీ వర్షాలకు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు భారీవర్షాలు వలన పత్తి వరి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని రైతులు తెలుపుతున్నారు. దిగుబడులపై ప్రభావం ఒక్కో రైతు ఎకరాకు ఇప్పటికే 25000 వరకు పెట్టుబడులు పెట్టారు ప్రస్తుతం చిరు పొట్ట కంకులు వేయగా ఈ దశలో ఓ మోస్తారు వర్షాలు ఈదురు గాలులకు పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు మండల పరిధిలోని 33,400 ఎకరాలలో వరి పంట పత్తి పంట 2500 ఎకరాలలో రైతులు కొనసాగిస్తూ ఉండగా పత్తి పంట పై కాయలు నల్లబడి రాలిపోతుందని కాబోతున్నారు: మరికొన్ని వరి కోతలు కోస్తున్నారు. ఎకరానికి 20 నుంచి 25 బస్తాలు మించి కావట్లేదు అని రైతులు వాపోతున్నారు.

# డ్రైనేజ్ పైనే దందా..!

**- పట్టించుకోని మునిసిపల్ అధికారులు**

**- రోడ్లపైనే వినియోగించి పడేసిన చెత్తాచెదారం**

**- డ్రైనేజీలో చెత్తతో ఆగుతున్న వర్షపు నీరు**

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 24 ప్రభాతవార్త :**

ఇల్లందు పట్టణంలో కొంతమంది వ్యాపారులు డ్రైనేజీ పైనే వ్యాపారాలు నిర్వహిస్తూ మున్సిపల్ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. నియమనిబంధనలు బేఖతర్ చేస్తూ ఏదేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని జీకే కాలనీ ఏరియా, జగదాంబ సెంటర్, కూరగాయల మార్కెట్, పాత బస్టాండ్, బుగ్గ వాగు బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి ఏరియా, సీతారామ టాకీస్, కొత్త బస్టాండ్, గోవింద సెంటర్లలో వ్యాపారులు ఇష్ట రాజ్యాంగ దుకాణం వస్తువులు, సామాగ్రి పెట్టి వ్యాపారం చేస్తున్నారు. టీ స్టాల్, చిరు వ్యాపారుల టిఫిన్ సెంటర్, కూరగాయలు విక్రయించేవారు, ఇతర దుకాణ సముదాయాలు డ్రైనేజీ పైనే వ్యాపారం నిర్వహిస్తున్నారు. వర్షపు నీరు రాకపోకలు సజావుగా సాగించేందుకు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పట్టణంలో రోడ్డు సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తే చిరు వ్యాపారులు మాత్రం డ్రైనేజీ పైనే తమ షాపులకు సంబంధించిన స్టాల్స్ ను పెట్టి విక్రయాలు జరుపుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించే వ్యాపారంలో భాగంగా చెత్తాచెదారం, ప్లాస్టిక్ గ్లాసులు , పేపర్లు, కవర్లు, కాగితాలతో రోడ్లు నిండిపోతున్నాయి. గాలి దుమారానికి రోడ్డు మీదకు చెత్త ఎగిసిపడుతుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం రోడ్లు ఊడ్చిన పారిశుద్ధ కార్మికులు మరల మరసటి రోజు ఉదయమే చెత్తాచెదారం శుభ్రం చేస్తుండడంతో చెత్త అంతా రోడ్డుమీద వ్యాపిస్తుంది. ఇదిలా ఉంచితే చిరు వ్యాపారులు, దుకాణ సముదాయాలు వినియోగించి పడేసిన చెత్తాచెదారం డ్రైనేజ్ లోపలికి కొంతమేర వెళ్లి కొంతమేర వెళ్లి మురికి నీరు రాకపోకలకు అంతరాయం కలిగిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతూ నీటి సరఫరా సాగడం లేదు. ఇల్లందుకు గుండెకాయ గా ఉన్న ఆమ్ బజార్ పరిస్థితి మాత్రం మరి దారుణంగా తయారైంది. ఉదయం నుండి కిరాణా షాపులు, స్టీల్ వ్యాపారులు, బట్టల షాపుల యజమానులు, ఫ్యాన్సీ దుకాణం, యజమానులు, కోడిగుడ్లు షాపులు, కూరగాయల దుకాణదారులతో డ్రైనేజీ అంతా నిండిపోయి కనబడే పరిస్థితి లేకుండా పోతుంది. ఇరుకు రోడ్లతో దర్శనమిచ్చే ఆమ్ బజార్ డ్రైనేజీ పై పెడుతున్న వస్తువులతో రోడ్డు మరింత చిన్నదిగా మారుతుంది. పెద్ద వాహనాలు లారీలు లోడుతో వస్తూ పోతూ ఉండడంతో ఆదాచారులకు ఇబ్బందికరంగా ఏర్పడి అసౌకర్యానికి గురవుతుండడం ప్రతిరోజు చూడాల్సి వస్తుంది. సాయంత్రం కాగానే జగదాంబ సెంటర్ మలుపు నుండి బుగ్గ వాగు బ్రిడ్జి వరకు ఉన్న మూల మలుపు వరకు చెత్త ఎగిసిపడుతుంది. కూరగాయల వ్యాపారులు కుళ్ళిన కూరగాయలు రోడ్డుమీద కుప్పలుగా పెడుతుండడంతో దోమలు, ఈగలు, కుక్కలు, ఆవులకు ఆహారంగా మారుతున్నాయి. ఆ పరిశుభ్రత నెలకొని ఉండడంతో సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇల్లందు పట్టణమంతా విస్తృతంగా పర్యటించి డ్రైనేజీ పై దందా చేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసు నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడి యాక్ట్..

**- కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి, ఎస్సై రవిలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**

నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో నిందితుడిగా ఉన్న దుగ్గెంపూడి శివశంకర్ రెడ్డి అనే వ్యక్తిపై జూలూరుపాడు పోలీసులు పీడి యాక్టును నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం స్థానిక పోలీసులు ఒక ప్రకటనలో వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ సూచనలతో జూలూరుపాడు సీఐ శ్రీలక్షి ్మ, జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి బూర్గంపాడు మండలం సారపాక తాళ్లగొమ్మూరుకు చెందిన నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు. అక్రమార్జనే ధ్యేయంగా అలవాటుగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు శివశంకర్ రెడ్డిపై బూర్గంపాడు, జూలూరుపాడు, హైదరాబాద్, బాలానగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. కేసుల్లో జైలుకు పోయి తిరిగి వచ్చి తన తీరు మార్చుకోకుండా మరలా గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుడిపై పీడి యాక్టును అమలు చేస్తూ ఈనెల 23వ తేదీన పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీని జూలూరుపాడు పోలీసులు చర్లపల్లి జైలు అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు. గంజాయిని అక్రమంగా రవాణా చేసి నిందితుడు శివశంకర్ రెడ్డి సంపాదించిన ఆస్తులను కూడా గతంలో కోర్టు ఆదేశాలతో జూలూరుపాడు పోలీసులు జప్తు చేయడం జరిగింది. గంజాయి కేసుల్లో నిందితుడిపై భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా పోలీసులు పీడియాక్ట్ ను నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇలాంటి నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అందుకే గంజాయి సమూల నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున "చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు,జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలవాటుగా ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులను గుర్తించి, వారిపై కూడా పీడియాక్టులను నమోదు చేయనున్నట్లు తెలిపారు. నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్, జూలూరుపాడు సీఐ శ్రీలక్షి ్మ, జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా




## నేడు మెగా జాబ్ మేళా...

**- రాణి సెలబ్రేషన్ హాల్లో సర్వం సిద్ధం...**

**- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే, సింగరేణి జిఎం..**

**సత్తుపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ, టాస్క్ వారి సహకారంతో ఆదివారం నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళా రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో సర్వం సిద్ధం చేశారు. గతంలో ఎన్నడు కనివిని ఎరగని రీతిలో నిర్వహించ తలపెట్టిన ఈ మెగా జాబ్ మేళాకు 50 కంపెనీలు చెందిన ప్రతినిధులు, హాజరవుతుండగా నియోజకవర్గ స్థాయిలో నిరుద్యోగ యువతి, యువకులు, మూడువేల మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఉద్యోగ అవకాశాలకు నియోజకవర్గం నుంచి వివిధ మండలాల నుంచి హాజరయ్యే పదివేల మంది కి పైగా నిరుద్యోగ యువతి, యువకులకు, రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారు. పదవ తరగతి నుండి ఆపై చదువులు చదివిన నిరుద్యోగ యువత యువకులు కు వివిధ కంపెనీల నుంచి వచ్చినటువంటి వారు ఇంటర్వ్యూలు నిర్వహించి యువతి,యువకులకు ,ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే, సింగరేణి అధికారులు....నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున ఆదివారం రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళా ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, జేవీఆర్, కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్ ఎం వి నరసింహారావు లు పరిశీలించి కిందిస్థాయి అధికార యంత్రాంగానికి ఏర్పాట్లు పై సూచనలు ఇచ్చారు.నియోజకవర్గస్థాయిలో నిరుద్యోగ యువతి, యువకులకు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతున్న 50 కంపెనీ ప్రతినిధులు, ఉద్యోగాలకు హాజరవుతున్న యువతి, యువకులకు, ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఉండేందుకు గాను రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, గుండు ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, కమల్ భాష, నరుకుల్లా అప్పారావు, శనివారం రాత్రి దగ్గర ఉండి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు .

## ముచ్చవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం గ్రామపంచాయతీలో డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగ్నా నీరజ చౌదరి, కల్లూరు ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఏవో రూప, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వై కంటి శ్రీనివాసరావు, పోనుగుమటి కమలాకర్ రావు,గోసు నాగయ్య ముదిగుంట్ల రాము భూషము శీనువాసరావు, శీలం జమలయ్య, డీసీఎంఎస్ ఇన్చార్జి, శ్రీపతి చంద్రం, గ్రామ ప్రజలు, గ్రామ కమిటీ సభ్యులు రైతులు పాల్గొనడం జరిగింది.

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

కూసుమంచి, అక్టోబర్ 25 (ప్రభాతవార్త) :

భారీ వర్షాలకు వరి సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం జక్కేపల్లి, పెరికసింగారం తదితర రెవెన్యూ పరిధిలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు దెబ్బతిన్న పంట పొలాలను పార్టీ మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డితో కలిసి పరిశీలించారు. కూసుమంచి మండలంలో గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూసుమంచి మండల పరిధిలోని రైతులు కోలుకొని విధంగా నష్టపోయారు. పత్తి పంట, మిర్చి పంటలతో పాటు చేతికి వచ్చిన వరిపంట నేలమట్టం కావడంతో పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.



మరీ ముఖ్యంగా శుక్రవారం రోజున కురిసిన వర్షానికి వరి పంట మొత్తం నేలమట్టం కావడంతో రైజులు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కౌలు రైతులు ఎకరాకు నలభై వేల రూపాయలు చెల్లించి, యాభై వేల రూపాయలు పైచిలుకు పెట్టుబడి పెట్టడం వలన వారు తీవ్రంగా నష్టపోయి అప్పులు ఊబిలోకి కూరుకుపోయాం న్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తక్షణమే స్పందించి సంబధిత అధికారులతో పంట నష్టం సర్వే చేయాలని, ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన పంటకు ఎకరాకు యాభై వేల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు వ్యవసాయ అధికారిణి రామడుగు వాణికి ఫోన్ లో విషయము తెలపగా, వెంటనే స్పందించి భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా ఏవో రామడుగు వాణి మాట్లాడుతూ దెబ్బతిన్న పంట పొలాలను మరొకసారి ఉన్నత అధికారులతో కలిసి పర్యటించి నివేదిక అందిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా తక్షణమే స్పందించిన వ్యవసాయ అధికారిణి రామడుగు వాణికి భారతీయ జనతా పార్టీ తరపున, రైతుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంట నష్టపోయిన రైతులు బద్దం వెంకటరెడ్డి, అజ్మీరా మల్సూరు, రామిని శ్రీనివాస్ రెడ్డి, కొత్త రజనీకాంత్ రెడ్డి, బానోత్ నాగేశ్వర్ రావు తదితర రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించడం జరిగినది.




## ఘనంగా నాగుల చవితి వేడుకలు



నేలకొండపల్లి,అక్టోబర్ 25 ప్రభాతవార్త:

నాగుల చవితి పండుగను పురస్కరించుకుని శనివారంనేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో మహిళలకు పాలు పోసి నాగుల చవితి మొక్కులు తీర్చుకున్నారు. అయ్యప్పస్వామి భక్తులు దేవాలయాలలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి పావులూరి వెంకటేశ్వరరావు, మాదాసు శ్రీనివాసరావు ,కొమ్మూరి నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఏజెంట్లనుంచి అగ్రిమెంట్ తీసుకోవాలి

కూసుమంచి, అక్టోబర్ 25 (ప్రభాతవార్త) :



వి త్ _ న వె య క్ క్ జ్ గా న్ న వేయదలచుకున్న రైతులు ముందుగా సంబంధిత ఏజెంట్లనుంచి, కంపెనీలనుంచి అగ్రిమెంట్ తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం, నేలపట్ల గ్రామాలలో రైతులకు మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సంబంధిత కంపెనీల ఏజెంట్ల నుండి అగ్రిమెంట్ తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రదేశాల నుండి వచ్చిన ఆర్గనైజర్లు, ఏజెంట్ల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయవద్దని, స్థానికంగా తెలిసిన ఏజెంట్లు లేదా ఆర్గనైజర్ల ద్వారా మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, వారు ఒప్పుకున్న షరతులను తప్పనిసరిగా పొందుపరుస్తూ అగ్రిమెంటు తీసుకోవాలని సూచించారు. అనంతరం పత్తి వేసిన రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి అవగాహన కల్పించారు, ప్రత్తి వేసిన రైతుల వివరాలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించబడ్డాయని, రైతులు సరిచూసుకుని పొరపాటు ఉంటే వ్యవసాయ విస్తరణాధికారి వద్ద మొబైల్ నెంబరు అప్డేట్ చేయించుకోవాలని తెలియజేశారు. అనంతరం కూసుమంచి గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం పప్పు దినుసులు పథకంలో విత్తనాలు పంపిణీ చేసిన కంది పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రవికుమార్, వంశీకృష్ణ, ప్రియాంక, పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు



ఏదులాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 22 (ప్రభాతవార్త) :

మహిళలు భక్తి శ్రద్ధలతో నాగులచవితి పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని గుర్రాలపాడు గ్రామంలోని అమెరికన్ టౌన్ షిప్ దగ్గర వెలసిన అంకమ్మతల్లి పుట్ట దగ్గర మహిళలు పెద్ద ఎత్తున వచ్చి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ గా జరుపుకోవడం మన సంప్రదాయం. నాగుల చవితిరోజున ఉదయాన్నే లేచి తలంటు స్నానం చేసి ఇంట్లో దీపారాధాన చేశారు. నాగేంద్ర అష్టోత్తరం పటించారు. అనంతరం పుట్ట వద్దకు వెళ్ళి ఆవు పాలు పుట్టలోపోసి నాగపూజను జరిపారు. చలివిడి, చిమ్మిలి(నువ్వులతో చేస్తారు). అరటిపళ్ళు. తాటి బుర్రగుంజు, తేగ లు మున్నగునవి నివేదన చేశారు. పూజయైన పిదప నైవేద్యం పెట్టి ఉపవాసం ఆచారించారు. మహిళాలు పుట్ట దగ్గరకు వెళ్ళి పసుపు, కుంకుమలు చల్లి పూజలు నిర్వహించారు. ఈ నాగుల పంచమిని పురష్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అమెరికన్ టౌన్‌షిప్ నిర్వహకులు బాణోత్ కిషర్, రవి, మైబెల్లి, లాలు సాహెబ్‌లు ప్రత్యేక ఏర్పాటు చేశారు. మహిళలు వారికి ప్రత్యేకంగా అభినందించారు.

## సిపిఐ 100 ఏండ్లను ఊరు,వాడ పండుగల జరుపుకోవాలి




ఏదులాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 22 (ప్రభాతవార్త) :

సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ఊరు, వాడ పండుగల జరుపుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్సీఐ గౌడం వద్ద వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన వాల్ పెయింటింగులను మునిసిపాలిటీ సిపిఐ బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశంలో 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు. అటువంటి పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఖమ్మం వేదిక కావడం ఇక్కడి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. ముగింపు వేడుకల విజయవంతానికై గడప గడపకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని సిపిఐ శాఖలకు పిలుపునిచ్చారు. ఈ వందేళ్ల ప్రస్థానంలో సిపిఐ పార్టీ చేసిన పోరాటాలు, ఉద్యమాలు, ఏర్పాటైన చట్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ మండల సమితి సభ్యుడు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు పాల్తియా శ్రీను, వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాల రాజు, దేవి శెట్టి రంగారావు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐలో చేరుదాం విద్యార్థుల సమస్యలపై పోరాడుదాం.

ఏదులాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 22 (ప్రభాతవార్త) :



భారత విద్యార్థి ఫెడరేషన్ లో చేరి, విద్యార్థుల సమస్యలపై పోరాడి పరిష్కారం చేసుకుందామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని జలగం నగర్, ఎం.వెంకటాయపాలెం, ముత్తగూడెం, అరేంపుల ఉన్నత పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ...పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కార్యదర్శి గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ...భగత్ సింగ్, చేగువేరా, అంబేద్కర్ లాంటి మహనీయులు ఆశయ సాధన కోసం ఏర్పడిన సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. పాలేరు డివిజన్లో మొదటి సభ్యత్వం స్వీకరించిన జలగం నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీ చరణ్యను ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్షుడు శీలం ఉమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## బిజేపి బలోపేతంకు కార్యకర్తలు కృషి చెయ్యాలి

నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



బిజేపి పార్టీ బలోపేతంకు పార్టీ కార్యకర్తలు కృషి చెయ్యాలనినేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. శనివారం కొత్త కొత్తూరు గ్రామం నందు నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ కమిటి అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి మార్గం చూపి నప్పుడే గ్రామాల్లో బిజేపి పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంటుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి పార్టీ విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. అన్ని గ్రామాల్లో మండల నాయకులు బూత్ స్థాయిలో పర్యటించి, పార్టీ నిర్మాణం, వివిధ ప్రజా సమస్యల పై ద్రుష్టి పెట్టాలని ఆయన కోరారు, గ్రామాలలోని అన్ని బూతులను పరిశీలించాలని ఆయన కోరారు, స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండేటట్లు చూడాలని పార్టీ నాయకులకు ఆయన దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమం లో బిజేపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, తంగెళ్ల సతీష్, తేజావత్ నాగరాజు, కందరబోయిన గోపి, మూడు రమేష్, పోతనబోయిన శేషగిరి, బానోత్ శ్రీనివాస రావు, గెల్లా నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి: డిఐఈఓ కే.రవిబాబు.

తిరుమలాయపాలెం, అక్టోబరు 25 (ప్రభాత వార్త)

కళాశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవిబాబు అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల రికార్డులను, విద్యార్థుల, అధ్యాపకుల హాజరు పట్టికలను పరిశీలించారు. తరగతి గదులను, మౌలిక వసతులను, బోర్డు నిధులతో జరుగుతున్న మైనర్ పనులను సందర్శించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోధన పద్ధతులను పాటించి, సకాలంలో సిలబస్ పూర్తి చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. హార్ట్ ఫుల్ నెస్ (హెల్ప్) జిల్లా కో ఆర్డినేటర్ కరుణాకర్ నేతృత్వంలో విద్యార్థుల్లో మానసిక వత్తిడిని అధిగమించడానికి ప్రణాళికాబద్ధమైన సూచనలు చేశారు. తదుపరి ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న ప్రధానాచార్యులు ఎస్.శ్రీనివాసరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.ఉపేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుకు కష్టాలు..! కన్నీళ్లు..!!

- భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట..
- కాయలు నల్లబారి, నేల పాలవుతున్న పత్తి..
- సీజన్లో కొనుగోళ్ల మార్కెట్ లేక అవస్థలు..
- కేంద్రం ఏర్పాటులో చేతులెత్తేసిన మార్కెటింగ్ శాఖ..
- అమ్మేందుకు రైతులు, కొనేందుకు ట్రేడర్స్‌కు సమస్యలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :**





మండలంలో పత్తి పంటను సాగు చేసిన రైతాంగం ఈ సీజన్లో విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటుంది. వ్యవసాయ సీజన్ తొలకరి తొలినాళ్ల నుంచి పత్తి రైతుకు పంట సాగులో అగచాట్లు తప్పడం లేదు. భూమిలో విత్తనం నాటింది మొదలు గత మూడు నెలల కాలంగా ఈ ఏడాది భారీ వర్షాలు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు పత్తి పంటపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. మండలంలో ఈ ఏడాది అధికారిక గణాంకాల ప్రకారం సుమారు 25 వేల ఎకరాల విస్తీర్ణంలో రైతులు పత్తి పంటను సాగు చేయగా, అనధికారికంగా మరో ఐదు వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పంట సాగయింది. సీజన్ కు ముందుగా సాగు చేసిన పత్తి పంట భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బ తిన్నది. హైబ్రిడ్ పత్తి విత్తన వంగడాలు 90 రోజుల వ్యవధిలోనే కాపు దశకు వస్తాయి. ఇది కూడా రెండు విడతల్లోనే కాపు పూర్తవుతుంది. శాస్త్రీయంగా చూస్తే ఇప్పటికే హైబ్రిడ్ విత్తన వంగడ కాపు కాలపరిమితి దాదాపు ముగిసింది. కానీ ఇప్పటివరకు పంట పొలాల్లో రైతులు పత్తి తీసిన దాఖలాలు అంతంత మాత్రమే. భారీ వర్షాలతో అత్యధిక వర్షపాతం నమోదు కావడం, భూమిలో తేమ శాతం పెరగడంతో చెట్లు ఎర్రబారి ఎదుగుదల కూడా లోపించింది. పంట కాపు దశకు వచ్చిన తరుణంలో కూడా ప్రతిరోజు వర్షం పడటంతో పూత, పిందె రాలిపోయింది. కాయలు కూడా నల్లబారి పోయాయి. కొంచెం ఆలస్యంగా సాగు చేసిన పత్తి చేలల్లో ఏపుగా ఎదిగి, కాపు అంతంత మాత్రంగా నిలిచింది. వర్షాల కారణంగా చెట్లకు ఉన్న కొద్దిపాటి పత్తిని కూడా తీయడానికి అవకాశం లేకుండా పోయింది. పత్తి కూడా నేలపాలవుతుంది. కొన్ని చేలల్లో పత్తి పింజల్లో విత్తనాలు మొలకలు వస్తున్నాయి. దీంతో పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం ఏర్పడింది. సాగు తొలి దేశం నుంచి దుక్కులు, విత్తనాలు, కూలీలు, ఎరువులు, రసాయన మందులు వంటి ఖర్చులు మొత్తం ఎకరానికి 30 వేల వరకు పెట్టుబడి అయిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లోని చేలల్లో నీళ్లు నిలిచి పత్తి చెట్లు ఎండిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో కాపు దశ తరుణం మించి పోవడంతో పంటపై రైతులు ఆశలు వదులుకుని కన్నీళ్లు పెడుతున్నారు.

## - కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో చేతులెత్తేసిన మార్కెటింగ్ శాఖ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పత్తి పంట సాగులో జూలూరుపాడు మండలం అగ్రస్థానంలో ఉంటుంది. గత 30 ఏళ్ల కాలానికి పైగా మండలంలో రైతులు పత్తి పంటను అత్యధిక విస్తీర్ణంలో ప్రధాన పంటగా సాగు చేస్తుంటారు. ఆర్థికంగా ఒడిదుడుకులను ఎదుర్కొన్నా కానీ పత్తి సాగు పైనే రైతులు మక్కువ చూపుతుంటారు. అప్పట్లో పండించిన పత్తిని అమ్ముకోవడానికి రైతులు నానా కష్టాలు పడేవారు. పత్తి దిగుబడులు కూడా అత్యధికంగా వస్తున్న తరుణంలో మండల కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు, రైతు సంఘం నాయకులు నుంచి డిమాండ్లు పెరిగాయి. దీంతో ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో జూలూరుపాడు మండల కేంద్రంలో తాత్కాలిక మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేశారు. గత 20 ఏళ్లుగా తాత్కాలిక కేంద్రంలోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. కాలక్రమేణా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా జూలూరుపాడు కేంద్రంలో పత్తి కొనుగోళ్లు జరుగుతూ రికార్డు సాధించింది. ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలోనే ఉపకేంద్రంలో పత్తి కొనుగోలు జరుగుతున్నాయి. గత ఏడాది కొనుగోళ్లను పరిశీలిస్తే జూలూరుపాడులో 2 లక్షల 86 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగ్గా, ప్రభుత్వానికి 1 కోటి 97 లక్షల రూపాయల ఆదాయం లభించింది. కానీ ఈ ఏడాది తాత్కాలికంగా కేంద్రం ఏర్పాటుకు స్థలం లేకపోవడంతో పెద్ద సమస్య తలెత్తుంది. మార్కెట్ యార్డ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కూడా కేటాయించడం, యార్డు నిర్మాణం కోసం 3 కోట్ల రూపాయల నిధులను కూడా మంజూరు చేసింది. కానీ కొనుగోళ్ల సీజన్ నాటికి యార్డ్ నిర్మాణ పనులు పూర్తిచేసి రైతాంగానికి అందుబాటులోకి తేవడంలో మార్కెటింగ్ శాఖ చేతులెత్తేసింది. ప్రస్తుతం అంతంతమాత్రంగా దిగుబడులు వస్తున్న తరుణంలో పత్తిని అమ్ముకునేందుకు రైతులు నానా కష్టాలు పడుతున్నారు. మరోవైపు వ్యవసాయ మార్కెట్ నుంచి లైసెన్స్ పొందిన ట్రేడర్స్ కూడా ఎక్కడ కొనుగోళ్లు చేయాలో అర్థం కాని సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పత్తి కొనుగోళ్ల కేంద్రం కోసం తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ సందర్భంగా ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బజారు మాట్లాడుతూ జూలూరుపాడు ఉపకేంద్రంలో ఈ ఏడాది పత్తి కొనుగోలు కోసం సరైన స్థలం దొరకకపోవడంతో సమస్య తలెత్తిన విషయం వాస్తవమేనన్నారు. రైతులు తమ పంటను ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ కు తీసుకొచ్చి అమ్ముకోవచ్చని అన్నారు. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు దృష్టి సారించామని తెలిపారు. జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డు సమస్య మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టిలో కూడా ఉందని అన్నారు.



ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెందిన ట్రేడర్ షేక్ అన్వర్ పాషా మాట్లాడుతూ జూలూరుపాడు మార్కెట్ యార్డ్ లో వసతులు లేకపోవడంతో కొనుగోళ్ల సమయంలో రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, శాశ్వత మార్కెట్ యార్డు నిర్మించాలని అధికారులకు చాలాసార్లు విజ్ఞప్తి చేశామన్నారు. ఈ నేపథ్యంలో మూడేళ్ల క్రితం మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని, ఈ ఏడాది నిర్మాణం కోసం 3 కోట్లు నిధులు కూడా మంజూరు చేయడం సంతోషం కలిగించిందని అన్నారు. కానీ కొనుగోళ్ల సీజన్ నాటికి కనీసం పనులు ప్రారంభానికి నోచుకోకపోవడం బాధగా ఉందన్నారు. ప్రస్తుతం సరైన సౌకర్యాలు లేకపోవడంతో పత్తి కొనుగోళ్లు, అమ్మకాలు జరిపేందుకు రైతులతో పాటు, ట్రేడర్లు, పనులు చేసేందుకు హమాలీలు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు.

# ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలి

- పకడ్బందిగా జాబితా తయారు చేయాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**కొత్తగూడెం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**



ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అధనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి ఖిఫఖి ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎలక్షన్ సెల్ సూపరడెంట్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సమస్యలు పరిష్కరించాలి : ఎం.డి రజాక్

**రుద్రంపూర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ఏరియా లోని సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అన్నారు. శనివారం రోజున కొత్తగూడెం ఏరియాలోని ఎస్. అండ్. పి.సి, నందు ఐఎన్టిటీయుసి పిట్ కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సెక్యూరిటీ ఆఫీసర్ వి.అభిలాష్ ను ఎస్ అండ్.పి.సి, ఆఫీస్లో కలసి కొత్తగూడెం ఏరియాలో ఉన్నా సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ జయరాజ్.హనుక్ రాజ్, జనార్ధన, యం.సీతారాం, రమేష్, బాలాజీ, త్రిపాటి, సురేష్, సుధాకర్ రెడ్డి, జక్కుల సత్యనారాయణ, సంజయ్, సెక్యూరిటీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ పురం లింక్ రోడ్డు నిర్మాణానికి..

- అటవీశాఖ అనుమతుల కోసం..
- రెవెన్యూ, ఫారెస్ట్, పీఆర్ శాఖల భూపరిశీలన..
- "వార్త" దినపత్రిక కథనానికి స్పందన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 25:**



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దు ప్రాంతం... ఒకప్పుడు దట్టమైన అటవీ ప్రాంతం.. జూలూరుపాడు మండల పరిధిలోని రాజారావుపేట గ్రామం నుంచి ఏనుకూరు మండలంలోని బురద రాఘవాపురం వరకు అంతా రిజర్వ్ ఫారెస్ట్. ఈ ప్రాంతంలో రాకపోకల సౌకర్యానికై రహదారి నిర్మాణం కోసం ఆయా ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు గత ప్రభుత్వ హయాంలో 10.60 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం కోసం 9 కోట్ల 75 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసింది. పనులు కూడా వేగంగానే ప్రారంభించారు. కానీ మధ్యలో నాలుగు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం ఉండటంతో అటవీశాఖ అనుమతులు లేక అర్ధాంతరంగా నిర్మాణ పనులు ఏడాదికాలంగా నిలిచిపోయాయి. రోడ్డు నిర్మాణం కోసం అటవీశాఖ ఎంత భూమి కోల్పోతుందో అంతమేర రెవెన్యూశాఖ అటవీశాఖకు భూమిని అప్పగించాల్సి ఉంది. ఈ సమస్య అటవీశాఖ అనుమతికి అడ్డంకిగా మారింది. ఈ నేపథ్యంలోనే 19వ తేదీన "అటవీశాఖ అనుమతుల కోసం... ఏడాది కాలంగా నిలిచిన బీఆర్ పురం లింకు రోడ్డు నిర్మాణం" అనే కథనం "వార్త" దినపత్రికలో ప్రచురితం కావడంతో ఆయాశాఖల జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించారు. ఈ మేరకు జూలూరుపాడు రెవెన్యూ పరిధి 250 సర్వే నంబర్ లోని భూమిని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు శనివారం పరిశీలించారు. అటవీశాఖకు ప్రత్యామ్నాయ భూమిని రెవెన్యూ శాఖ అప్పగించేందుకు ముందుకు రావడంతో లింక్ రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా మారిన అటవీశాఖ అనుమతుల సమస్యకు దాదాపు పరిష్కారం లభించినట్లయింది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఫారెస్ట్ రేంజర్ ప్రసాదరావు, బీట్ ఆఫీసర్ నరసింహారావు, సిబ్బంది, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, రెవెన్యూ సర్వేయర్ ప్రవీణ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోవింద్రాల బిఆర్ఎస్ అధ్యక్షులు భూక్య భీమా మృతి



*కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షులు భూక్య బీమా శుక్రవారం అర్ధరాత్రి అనారో గ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శనివారం బీమా మృ తదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. భీమా మృతి తీరనిలోటు అని పేర్కొన్నారు. వారి సేవలు మరువలేని వని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షు లు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు, నాయ కులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడి యాల కృష్ణారెడ్డి, బోడెపూడి వీరప్రతాప్, బట్టు శంకర్ నాయక్, అజ్మీరా బీమా, జె. భగ వాన్, జాటోత్ జాయ్ లూసీ, కన్నమాల రాంబాబు, చిప్పలపల్లి శ్రీనివాస్, ఆదూరి ప్రసాద్, పాలెం మధు తదితరులు పాల్గొ ని నివాళులు అర్పించారు.

## భూ నిర్వాసితుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా



*కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త*
రైల్వే డబ్లింగ్ పనులకై భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి జిన్నింగ్ మిల్లు నందు భూములు కోల్పోతున్న నిర్వాసితులు శనివారం ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యను విన్నవించారు. తమ భూములకు న్యాయపరంగా రావలసిన నష్టపరిహారాన్ని అందేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఫోన్ ద్వారా స్పెషల్ ఫోన్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరితో ఫోన్లో రైతుల సమస్యలు మాట్లాడి మరొకసారి గ్రామసభను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా రైతులకు ఇటీవల కొన్ని ప్రాంతాల్లో అందజేసిన నష్టపరిహారం వచ్చేలా చూస్తానని తెలిపారు .

## భూక్య భీమా మృతదేహానికి నివాళులర్పించిన మేకల మల్లిబాబు యాదవ్



*కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*
ామేపల్లి మండలం గోవింద్రాల గ్రామా నికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య భీమా అనారోగ్యంతో మృతి చెందడంతో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ భీమా మృతదేహంపై పూలమాలవేసి శనివారం నివాళులర్పించారు. భీమా మృతి పట్ల తీవ్ర సంతాపం ను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భీమా మృతి తీరని లోటు అని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో గోవింద్రాల మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మీ మ్రనారాయణ, కాంగ్రెస్ నాయకులు బానోత్ నరసింహ నాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో వైభవంగా నాగులచవితి వేడుకలు

*కామేపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*



కార్తీకమాసం చతుర్థి నాడు వచ్చే నాగుల చవితి వేడుకలను కామేపల్లి మండలం లో మహిళలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పాము పుట్టల వద్దకు చేరుకొని పూజలు చేసి నాగ దేవ తకు పాలు పోసి మొక్కులు చెల్లించుకు న్నారు. నైవేద్యాలు సమర్పించారు. వ్యవ సాయ పనులలో చేలు పంట పొలాల్లో వడక తొక్కితే పగవాడిని కాదని అనుకో... నడుము తొక్కితే నా వాడు అనుకో... నా కు నువ్వు ఎదరు పడవద్దు.. నీకు నేను ఎదురుపడ నంటూ తమకు ఏలాంటి హాని చేకూర్చవద్దని నాగదేవతకు మొక్కు కున్నారు. పూజలు, అభిషేకాలు నిర్వ హించారు. గోపాలపురం బీసీ కాలనీలో కూడా వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.

## బీద విద్యార్థులకు కొండబోలు ఆర్థిక సహాయం

*ైరా అక్టోబర్ 25 (ప్రభాతవార్త):*



వైరా మండలం లో మెడిసిన్, ఇంజనీరింగ్, విద్య ను అభ్యసిస్తుబీద విద్యార్థులకు వైరా మండలం సోమవరం గ్రామం కు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండ బోలు సురేష్ బాబు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని సోమవారం గ్రామానికి చెందిన బెజవాడ వీరభద్ర రావు ద్వారా పంపగా ఈ సహాయాన్ని శనివారం వైరా లో ని కమ్మవారి కళ్యాణ మండపం లో మండపం అధ్యక్షులు వైరా మాజీ మండల అధ్యక్షులు కట్టా కృష్ణార్జున రావు విద్యార్థులకు అందజేశారు. వైద్య విద్య అభ్యసిస్తున్న మాగంటి మాధురి(వల్లాపురం), కంచర్ల నవ్య(గొల్లెనపాడు), కాండ్ర కిరణ్(వైరా), పానెం శ్రీహర్శిత (దిడ్డిపూడి) లకు ఇంజనీరింగ్ అభ్యసిస్తున్న దేవరకొండ స్నిగ్ధ, ముత్తారపు ప్రణయ, వుమా రాణి, హరి భవ్యశ్రీ, యడ్లపల్లి దివ్యలకు మొత్తం తొమ్మిది మందికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున తొంబై వేల రూపాయలను కొండ బోలు సురేష్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాద్యాయులు జీవి సూర్యప్రకాష్ రావు, పెనుగొండ ఉపేందర్ రావు, తుళ్ళూరు హనుమంతరావు, బిక్షారావు లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*కారేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవా*



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో శనివారం గేటు కారేపల్లి చేపల చెరువు సొసైటీ నూతన సభ్యుల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. గత ఎన్నో సంవత్సరాలుగా సభ్యత్వాల కొరకు ఎదురుచూస్తున్న సభ్యులకు గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో పోడుదారులకు పట్టాలు ఇప్పించి 5 వేల బోర్లను వేయించి వాటికి కరెంటు సప్లై ఇప్పించినాను, నన్ను గెలిపించినందుకు రైతుల రుణం తీర్చుకున్నా నన్నారు నేడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చినంక ఉచిత బస్సు సౌకర్యం, సన్న బియ్యం, ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ తదితర ప్రజా ప్రయోజన పథకాలను ప్రవేశపెట్టి ప్రజా అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వంరేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకి వడ్డీలు కడుతూ నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తూ సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివకుమార్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ కే. అనుష సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. తిరుపతిరెడ్డి, చెపల చెరువు సొసైటీ చైర్మన్ ఈసం ఐలయ్య, కార్యదర్శి సత్యనారాయణ, పగడాల మంజుల, బానోత్ దేవల నాయక్, బానోతు రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరతోని తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రికార్డులు సక్రమంగా ఉండాలి

*కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త*
పంచాయతీకి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా



ఉండేలా కార్యదర్శిలు చూడాలని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం బాజుమలాయి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఎంపీ ఓ సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందికి సెప్టెంబర్ నెల వేతనాల చెక్కులను అందజేశారు. గ్రామపంచాయతీ సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యుండాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూపంచాయితీ సిబ్బందికి సెప్టెంబర్ నెల వేతనాలు టీఎస్ బీ పాస్ అకౌంట్లో జమ అయినట్టు తెలిపారు. పంచాయతీ ఆదాయ వనరులు పెంపొందించే ప్రాంతంలో ఇంటి పన్నులు 100!! శాతం వసూలు చేయాలన్నారు. పంచాయతీలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. రహదారులపై వరద నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

*కారేపల్లి అక్టోబర్ 25 ప్రభాతవార్త*
సింగరేణి మండలంల వివిధ గ్రామాల్లో శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కారేపల్లి పెద్దమ్మతల్లి దేవాలయం గ్రామాల్లోతెల్లవారు జామునుంచే భక్తుల సందడి కనిపించింది.



పుట్టలో పాలు పోసి చల్లగా కాపాడాలంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో స్థానికులు విచ్చేసి మొక్కిన మొక్కులు తీర్చుకొని వెళ్లారు. అలాగే ఇక్కడ మొక్కుకుని సంతానం కలిగిన దంపతులతో పాటుగా యువతి, యువకులు అధిక సంఖ్యలో రావడం విశేషం. చిన్నారులను పుట్ట వద్ద కూర్చోబెట్టి బూరెల వసంతం నిర్వహించారు. దీంతో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ. ఏర్పాట్లు చేశారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ పై వర్క్‌షాప్

*ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 24, ప్రభాత వార్త:*
ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో కంప్యూటర్ సైన్స్ సి ఎస్ ఎం ఎ ఐ డి విభాగం ఆధ్వర్యంలో "రియల్‌టైమ్ ప్రాజెక్టులతో కృత్రిమ మేధస్సు ,యంత్ర అభ్యాస ఫండమెంటల్స్" పై ఐదు రోజుల ఆచరణాత్మక వర్క్‌షాప్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌ను కళాశాల అధ్యక్షులు కాటేపల్లి నవీన్ బాబు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత యుగం పూర్తిగా సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత యుగమన, ప్రతి రంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషిన్ లెర్నింగ్ విస్తృత ప్రాధాన్యత పొందుతున్నాయని పరిశ్రమలు, విద్యా రంగం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లోని టెక్నాలజీలు విప్లవాత్మక మార్పులను తీసుకువస్తున్నాయని ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తాయని, అలాగే ప్రయోగాత్మక జ్ఞానం పెంపొందిస్తాయని, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పొందిన అనుభవాన్ని భవిష్యత్తులో తమ ప్రాజెక్టలలో, కెరీర్‌లో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్ టెక్నాలజీలు ప్రపంచాన్ని మార్చుతున్న రెండు ప్రధాన శక్తులని, ఈ రంగాల్లో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సయ్యద్ రిజ్వాన్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ రిసోర్స్ పర్సన్స్ ఉమాశంకర్ పారెళ్ళ, సయ్యద్ బాజీ, సయ్యద్ రిజ్వాన్, యశ్వంత్ గొడ్డేటి , కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఇంజన్ నరసింహారావు, సి ఎస్ ఎం ఏ డి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# పొదిల రాజేష్  తండ్రిని మించిన తనయుడు

**ఖమ్మం అర్బన్,అక్టోబర్ 25(ప్రభాతవార్త):**

పొదిల రాజేష్  తండ్రిని మించిన తనయుడని మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు  పొదిల రవికుమార్ తనయుడు యువజన మున్నూరు కాపు నాయకుడు పొదిల రాజేష్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంకి వెళ్లి రాజేష్ తో కేకు కట్ చేపించి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్నూరు కాపు రాష్ట్రజిల్లా నాయకత్వంరానున్న కాలంలో బిజినెస్ లో మరింతగా అభివృద్ధి చెంది నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆనందముగా జరుపుకోవాలని ఆశీస్సులు అందచేసారు.ఈ పుట్టినరోజు వేడుకలలో మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి దేవేంద్ర, ఖమ్మం నగర కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకన్న,జివివిఎల్



నరసింహారావు, సి హెచ్ విప్లవ్ కుమార్, పసుపులేటి వెంకట్, చౌడం నరసింహారావు, తిరుమల శెట్టి జయప్రకాశ్, కోనేటి నారాయణ, ఆర్ కె నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, వెంకట్ నాయుడు,రమేష్, గోకుల్,సలీమ్, నవీన్,సంపటం శ్రీను, సుంకరి కృష్ణ మరియు పొదిల రవికుమార్ గారి గ్రామం ఖానాపురం నుండి వచ్చిన అభిమానులు.. రాజేష్ మిత్ర బృందం కూడా పాల్గొన్నారు..

# అని దానాల కన్నా అన్నదానం మిన్న

**- అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయటం**

**దేవుడిచ్చిన వరం: మూలగుండ్ల లక్ష్మి**

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 25(ప్రభాతవార్త):**

అన్ని దారుల కన్నా అన్నదానం మిన్న అని,ఈ అవకాశం దేవుడు ఇచ్చిన వరం అని మూల గుండ్ల లక్షి      ్మ అన్నారు. శనివారం వారి భర్త మూల గుండ్ల రమేష్ జ్ఞాపకార్థం ఖమ్మం కార్పొరేషన్  4వ డివిజన్  యూ పి హెచ్ కాలనీలో వెలసియున్న స్వయంభు అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయ కమిటీ వారు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ కార్తీకమాసంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప సంకల్పం అన్నారు. అలాగే మన సాంప్రదాయ ప్రకారం అరటి ఆకులలో భోజనం సంతృప్తి కలిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఈనెల 8 నుండి నవంబర్ 17 వరకు నిర్విరామంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మరుగుదొడ్ల పరిశుభ్రతపై ఆకస్మిక తనిఖీ

**- పౌరుల సౌకర్యం కోసం నిర్వహణలో లోపాలు**

**లేకుండా చూడాలని ఆదేశాలు:డిప్యూటీ కమిషనర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 25:**




ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజా మరుగుదొడ్లను డిప్యూటీ కమిషనర్ ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల పరిశుభ్రత, నిర్వహణ పద్ధతులు, సిబ్బంది పనితీరును



సమీక్షి                    ంచారు.ప్రతిరోజు మరుగుదొడ్లు ఏ సమయానికి తెరుస్తున్నారు, ఏ సమయానికి మూసేస్తున్నారు, రోజుకు ఎన్ని సార్లు శుభ్రం చేస్తున్నారు అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫీడ్బ్యాక్ బోర్డు ఏర్పాటు చేశారా లేదా, అటెండెన్స్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించబడుతోందా అనే అంశాలను కూడా పరిశీలించారు.హ్యాండ్ వాష్ బేసిన్లు, లిక్విడ్ సోప్ అందుబాటులో ఉన్నాయా, శుభ్రత సామగ్రి సరిపడా ఉందా అనే విషయాలను స్వయంగా పరిశీలించారు.మరుగుదొడ్ల పరిశుభ్రతను మరింత మెరుగుపరిచే దిశగా అవసరమైన సూచనలు సంబంధిత సిబ్బందికి ఇచ్చారు. పౌరుల సౌకర్యం కోసం మరుగుదొడ్ల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని డిప్యూటీ కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# సమస్యలపై సిపిఐఎం సమరభేరి..!

**- సమస్యలను అధ్యయనం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సాగిన**

**సిపిఐఎం పాదయా పాదయాత్రకు పలువురి సంఘీభావం..**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

నివాస ప్రాంతాలలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయని స్థానిక సమస్యలను అధికారులు సకాలంలో పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను స్తంభింప చేస్తామని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి హెచ్చరించారు. సిపిఐ ఎం మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎనిమిదవ ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో సమస్యలపై సమరభేరి పేరుతో సిపిఐ ఎం పాదయాత్ర నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రారంభ ఉపన్యాసం చేశారు. అశోక్ నగర్ కొత్త కాలనీలో పారిశుధ్యం పడకేసిందని ఎక్కడి సమస్యలు ఒక్కడే పేరుకు పోయి ఉన్నాయని విమర్శించారు. ఈనెల 25 నుండి మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా సమస్యల అధ్యయన యాత్రలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్త కాలనీలో రెండు విద్యుత్ ట్రాన్స్ఫారంలో కేవలం నాలుగడుగు ఎత్తులోనే ఏర్పాటు చేయడం వల్ల అత్యంత ప్రమాదకరంగా తయారైందని కనీసం ఏడు అడుగుల పైనే దిమ్మను నిర్మించి ట్రాన్స్ఫారాలను అమర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు నివాస ప్రాంతాలలో పర్యటనలు చేయడం ఎప్పుడో మర్చిపోయారని కేవలం ఆఫీసులలో ఏసీ గదులకే పరిమితమైతే ప్రజా




సమస్యలు ఎలా కనిపిస్తాయని ఆయన ప్రశ్నించారు. కొత్త కాలనీలో విద్యుత్ సమస్య కూడా తీవ్రంగా ఉందని పెరుగుతున్న నివాస గృహాలకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈనెల 31 తారీకు లోపు అశోక్ నగర్ కొత్త కాలనీలో గ్రామపంచాయతీ విద్యుత్ అధికారులు పర్యటనలు నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు విద్యుత్ సమస్యలను పరిష్కరించకపోతే సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి పాలనను స్పందింప చేస్తామని హెచ్చరించారు.  ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్షి      ్మ పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, కనకశ్రీ,ఎస్ అజయ్ కుమార్, ఉస్తేల జ్యోతి,కోరాడ శ్రీనివాస్,జీవనజ్యోతి,ధనకొండ రాఘవయ్య ఐద్వా నాయకులు తోకల గౌతమి, కుంజా విజయ సోయం జోగారావు, గజ్జల రాజు,శాఖ కార్యదర్శిలు గోవర్ధన ఝాన్సీ చెన్నూరి వెంకటరమణ ఎర్రంశెట్టి పూర్ణిమ స్థానిక నాయకులు అన్నం రమాదేవి ఇల్లా అలివేణి పి జయ సత్యవతి హైమావతి రమణ కళావతి రాము తదితరులు

# నేడు లియో క్లబ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త:**



లియో క్లబ్ ఆఫ్ ఖమ్మం స్థాపించి యాభై వసంతాలు (19752025 ) పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 26 ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ చైర్ పర్సన్ కుంచకర్ర నగేష్ తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ హాజరు అవుతున్నారని , ప్రత్యేక ఆహ్వానితులుగా ఖమ్మం కార్పొరేటర్ కమర్తపు మురళి , ప్రోగ్రామ్ అడ్వైజర్ వెంపటి లక్షి      ్మ నారాయణ ఆర్గనైజ్ కమిటీ బాధ్యులు సి. హెచ్. రాధాకృష్ణ , కొల్లి సత్యనారాయణ , ఏ శంకర్ రావు , కే కిరణ్ తదితరులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు .

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**- ఎస్సై పొదిలి వెంకన్న**

**బోనకల్, ప్రభాతవార్త :**




డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా. మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయమూర్తి తీర్పుఇటీవల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిన ఏడుగురికి శనివారం ఖమ్మం స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి శ్రీమతి బక్కెర నాగలక్షి      ్మ ముందు హాజరుపరిచినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గౌరవ న్యాయమూర్తి ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా విధించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులకు సహాయంగా  నగరంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కమ్యూనిటీ సేవ చేయాలని తీర్పు వెల్లడించారని తెలిపారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 25(ప్రభాతవార్త):**

ఖమ్మం నగరంలో నాగుల చవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం వివిధ ప్రాంతాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నాగులమ్మ దేవాలయాల్లో, పుట్టలు ఉన్న ప్రదేశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలలో పాలు పోసి అనంతరం పూలు పండ్లు సమర్పించి ధూప దీప నైవేద్యాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో అర్పించారు. దేవాలయాల్లో ఉన్న జంటనాగులకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నైవేద్యంగా సమర్పించిన ప్రసాదాలను భక్తులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మహిళలు భక్తి శ్రద్ధలతో నాగులచవితి పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ గా జరుపుకోవడం మన సంప్రదాయం. నాగుల చవితిరోజున ఉదయాన్నే లేచి తలంటు స్నానం చేసి ఇంట్లో దీపారాధాన చేశారు. నాగేంద్ర అష్టోత్తరం పటించారు. అనంతరం పుట్ట వద్దకు వెళ్ళి ఆవు పాలు పుట్టలోపోసి నాగపూజను జరిపారు. చలివిడి, చిమ్మిలి(నువ్వులతో చేస్తారు). అరటిపళ్ళు. తాటి బుర్రగుంజు, తేగ లు మున్నగునవి నివేదన చేశారు. పూజయైన పిదప నైవేద్యం పెట్టి ఉపవాసం ఆచారించారు. మహిళా లుపుట్ట దగ్గరకు వెళ్ళి పసుపు, కుంకుమలు చల్లి పూజలు నిర్వహించారు. గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది ఆలయంలోని నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు.